యువకులు క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

యువత క్రీడల్లో రాణించి గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఎస్‌వీఆర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఎస్‌వీఆర్ క్రికెట్ క్లబ్ టోర్నమెంట్‌ను ఆయన టాస్ వేసి ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల యువకుల్లో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించి రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, నిర్వాహకులు అశోక్‌నాయక్, కౌన్సిలర్లు నర్సిరెడ్డి, రవినాయక్, వెంకన్న, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, పీపీ శ్రీధర్‌గౌడ్, నాయకులు ధనావత్ నాగునాయక్,గడగోజు అశోక్‌చారి, గుడిపాటి కృష్ణ, దాసరి భీమేష్, అనిల్‌కుమార్, మనాలి, శ్రీధర్, లక్ష్మణ్, నాని తదితరులు పాల్గొన్నారు.

దామరచర్లలో క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-దామరచర్ల



సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామీణ క్రికెట్ పోటీలను ఆదివారం మాజీ సర్పంచ్ బంటు కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్నేహాభావంతో క్రీడలు ఆడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, నాగయ్య, బిఆర్ఎస్ యువ నాయకులు రఫీ బాయ్ ,మాజీ ఎంపిటిసి సైదిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.. దామరచర్లకు చెందిన రచ్చా యూత్ వారికి మాజీ సర్పంచ్ కిరణ్ టి షర్టులను పంపిణీ చేశారు. క్రీడాకారులకు అన్నివిధాలుగా సహకరిస్తాని హామీ ఇచ్చారు.

మహిళల్లో ఐక్యతా భావం పెంచేందుకే ముగ్గుల పోటీలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మహిళల్లో ఐక్యతా భావం పెంచడం కోసమే వివిధ వార్డులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 19వ వార్డులో కోట్ల అశోక్‌రెడ్డి అధ్యక్షతన అమూల్యకాలనీలో ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడారు.మహిళలు ఒకప్పుడు వంటింటికే పరిమితమైన వారు నేడు అనేక రంగాలలో ముందుంజలో ఉంటున్నారని తెలిపారు. సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మహిళా ప్రశ్నించిన రోజే సమాజం పురోగతికి చెందుతుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో మహిళలు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించినప్పుడే వారికి సరైన గౌరవం దక్కుతుందన్నారు.పాలక ప్రభుత్వాలు ఈ రకమైన నిర్ణయాలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ముగ్గులపోటీ ద్వారా మహిళల్లో దాగున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపయో గపడుతుందని చెప్పారు.ముగ్గులపోటీకి న్యాయ నిర్ణేతలుగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు నర్రా సరళ, ఉమా, సంధ్య, సౌజన్య, కే.ఉమారాణి, కోట్ల పూజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హషం, పార్టీ టౌన్ కమిటీ నాయకురాలు తుమ్మలపద్మ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పందిరి శ్యాంసుందర్, వీరబోయిన పంచలింగం, కే.జగన్ పెండెం సురేష్, నారగోని యాదగిరి,ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వెంకన్న, తంతనపల్లి సైదులు, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, జి.నరేష్, బి.రవీందర్, యాదగిరి, ఆవుల గిరి తదితరులు పాల్గొన్నారు.

బంజారా సంస్కృతి ప్రతిబింబించేలా డైరీ, క్యాలెండర్

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించబడిన బంజారా అఫీషియల్ క్యాలెండర్, డైరీ వారి సంస్కృతి ప్రతి బింబించేలా వుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను చేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణలో అత్యధికంగా వున్న బంజారాల గోత్రనామాలు, వంశవృక్షాలు వాటిలో చేర్చి ఆయా వర్గాలను చైతన్య పర్చడం అభినందనీయమన్నారు. బంజారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని సూచించారు.గిరిజన ఉద్యోగులు తండాలు, అవాసాలలో ప్రజలను విద్య, వైద్యం పట్ల అవ గాహన వుండేలా కృషి చే యాలని కోరారు. ప్రభుత్వ పథకాలు గిరిజనులకు లబ్ధిపొందేలా ఉద్యోగుల తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎంపిడిఓ శంకర్ నాయక్, లాలు నాయక్, కొట్యా నాయక్, అరుణ, బద్దు, రమేష్‌నాయక్, ఎం.రమేష్, ఉద్యోగుల సంఘం నాయకులు సేవాలాల్, మాత్రు నాయక్,రాగ్యా నాయక్, బిక్కు, శంకర్ నాయక్, రవి నాయక్, సీతారం నాయక్, భీమ్లు నాయక్, హమీద్,అశ్లం, బెజ్జం సాయి పాల్గొన్నారు.

మహిళల సృజనాత్మకతను వెలికితీసేందుకే ముగ్గుల పోటీలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్‌హాషం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మహిళలు అన్ని రంగాలలో ముందుకొస్తున్న తరుణంలో వారిలో ఉన్న సృజనాత్మకత వెలికితీయడం కోసం ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. ఆదివారం పద్మా నగర్ సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సయ్యద్‌హాషం మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, సామాజికంగా, అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. మహిళా సాధికారత అని గొప్పలు చెప్పుకోవడం మినహా వారికోసం చేసిందేమీ లేదన్నారు.. ప్రభుత్వాలు మహిళల హక్కులు హరిస్తున్నారని రోజురోజుకు హత్యలు, లైంగికదాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. పద్మానగర్‌లో జీవనోపాధి కోసం వలస వచ్చి అద్దెఇండ్లలో నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు, బహుమతి దాత పొట్ట బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఐక్యత భావంతో ముందుకెళ్లడం సంతోషకరమన్నారు. పద్మానగర్ మహిళలు కోలాటాలు నేర్చుకున్నారని, అదేవిధంగా బాలికలు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నతస్థాయికి చేరుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ముగ్గులు వేసిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా చీరలు,పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. సీపీఐ(ఎం) పద్మానగర్ శాఖ కార్యదర్శి గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పుట్ట బత్తుల అండాలు,ఉదయ్ కిరణ్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మలపద్మ, దండెంపల్లి సరోజ, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పెండెం రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరియోగానందం, కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, మహిళా అధ్యక్షురాలు మూడ చంద్రకళ, కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, సభ్యులు పాల్గొన్నారు.



రైతాంగం పట్ల కేంద్రం విధానాలు మార్చుకోవాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



ప్రజా సంఘాలు బలపడినప్పుడే పాలకులు ప్రజలకు సేవకులుగా పనిచేస్తారని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మండలం లోని కొంపల్లి గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వవిధానాలుమార్చుకోవాలని, లేదంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిన మోడీ ప్రభుత్వంరైతుల పోరాటం లోవెనక్కి తగ్గిన.. చాప కింద నీరులా మళ్లీ అమలు చేయడానికి పూనుకుందన్నారు.రైతులకు నష్టం చేసేచట్టాలనుకేంద్ర ప్రభుత్వం తీసుకురావడంవిడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం చేసిన విధానాన్ని రాష్ట్రాలు అమలు చేస్తే పంటలు, సాగు విస్తీర్ణం తగ్గుతుందని, ఆత్మహత్యలు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుసంఘాల నేతలకు రాతపూర్వకంగా హామీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా, ఓ రైతు నాయకుడు 28 రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌శక్తులకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తుందని చెప్పారు. నోయిడాలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతుల పైఅక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, మోడీ ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులు అన్నిటిని ఉపసం హరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పటివరకు ఏం చేశారనిఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్, వడ్లమూడి హనుమయ్య , మాదరగొని యాదయ్య, నరసింహ, రామచంద్రం, సైదులు, శంకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



రెండు రోజుల క్రితం జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా కార్యాలయం పరిశీలించుటకు వెళ్తున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. శనివారం నాడు నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హెలి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి,ఏడాది అయినా శాంతి భద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీకి, భూసేకరణ విషయంలో అమాయక గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి, వేధింపులకు గురి చేశారన్నారు. వీరికి అండగా నిలిచిన మాజీ శా న న స భ్యులు పట్నం నరేందర్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి, దాదాపు 30 రోజులు అక్రమంగా జైల్లో పెట్టి, తప్పుడు కేసులు తప్పుడు ఆరోపణలు పెట్టి, జైల్లో నిర్బంధించారన్నారు. శనివారం నాడు మాజీ శాసనసభ్యులను భువనగిరిలో తలపెట్టి నటువంటి కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో ఎవరి వారిని అక్రమ అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హిరేకార్ రమేష్ జీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సభావత్ చంద్రమౌళి నాయక్,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, సల్లోజు శేఖర చారి,షేక్ షరీఫ్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ మక్సూద్, నకిరేకంటి సైదులు,షేక్ జిలానీ, అర్జున్, దుబ్బ ముత్తయ్య,హాజీ, హజర్ పాల్గొన్నారు.

దాడులు, నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరు

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



దాడులు, నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడికి నిరసనగా తలపెట్టిన భువనగిరి ధర్నా కార్యక్రమాలకు హాజరు కానివ్వకుండా ఆదివారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ముఖ్య నాయకులు ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అరెస్టులు, నిర్బంధాలు మాకు కొత్త కాదని తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి ఎన్నో చూసామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలకు, దాడులకు పాల్పడిన నాయకులు కార్యకర్తలు ధైర్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మ.ఆయనను కలిసిన వారిలో మండల మాజీ రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, ఎఫ్‌ఎసిఎస్ శివన్నగూడ చైర్మన్ బాలం నరసింహ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు రామిడి వెంకట రమణారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు ఆంగోత్ హరిప్రసాద్,మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి తదితరులు ఉన్నారు.

మహిళల హక్కుల సాధనకు ఐద్వాలో సభ్యులుగా చేరాలి

ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



జిల్లాలో విస్తృతంగా మహిళా సభ్యత్వ నమోదు జరుగుతుందని మహిళల హక్కుల సాధనకై ఐద్వాలో సభ్యులుగా చేరాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం నల్గొండ మండలం చందనపల్లి గ్రామంలో ఐద్వా సభ్యత్వం చేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుకెళ్తున్నప్పటికీ రెండవ పౌరురాలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుప్రాయం నుండి పండు ముసలి వరకు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వాల పరిపాలన తీరు మారకుంటే మహిళల నిష్పత్తి పడిపోతుందని పేర్కొన్నారు. ఇంకా దేశంలో అరాచకాలు పెరిగి పోతాయన్నారు. మహిళలు ఐక్యమై పోరాటాలలోకి రావాలని కోరారు. జనవరి నుండి ఫిబ్రవరి చివరి వరకు ప్రతిగ్రామంలో సభ్యత్వ నమోదు చేర్పించి కమిటీలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ,జిల్లా కమిటీ సభ్యురాలు తంతెనపల్లి సైదమ్మ, మాజీ ఎంపీటీసీ రూపాని వెంకటమ్మ, గ్రామ మహిళలు పాలడుగు సైదమ్మ,రేణుక, అంజమ్మ, సుగుణమ్మ ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలి

- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రేషన్ షాప్‌ల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, మిర్యాలగూడ ఐద్వా 2 టౌన్ అధ్యక్షురాలు కంచర్ల ఊర్మిళలు అన్నారు. ఆదివారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మిర్యాలగూడ టూ టౌన్, సీతారాంపురంలో సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా రేషన్ షాప్‌ల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు తీసుకురావడం వలన ఈరోజు పేదలపై అధిక భారాలు మోపుతున్నారని, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని అన్నారు. ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో పేదల సంక్షేమం గురించి కేటాయింపులు చేయడం లేదని ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ బడా పెట్టుబడిదారులకు, దోపిడీదారులకు ప్రాధాన్యత ఇస్తుందని, పెరుగుతున్న ధరలను నియంత్రించి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి అని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని సంతకాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు దీప, నాగేశ్వరి, సైదమ్మ, సుల్తానా, జరీనా పాల్గొన్నారు.

చదువుల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు



మినా కాలేజ్ చైర్మెన్ మహిముద్ అలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు చదువులో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మీనా కాలేజ్ చైర్మెన్ మహమూద్ అలీ అన్నారు. ఆదివారం కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం కళాశాలలో చేరారని వీరు బీటెక్ నాలుగు సంవత్సరాలు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు చదువుకు మించిన ఆస్తి లేదని విద్యార్థులు పట్టుదల ఏకాగ్రత ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు .కళాశాలలో ర్యాగింగ్ కు తావు లేదని అటువంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు .విద్యార్థినులు అంతా కలిసిమెలసి చదువుకోవాలని సూచించారు. కళాశాలలో నిపుణులైన ఆధ్యాపక బృందం చేత విద్యార్థినులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని విద్యార్థినులు వారి తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహేలా బుటూల్, నలంద గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ వషిమ్, వాణి వివిధ విభాగాల హెడ్స్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

మంత్రిని కోమటిరెడ్డిని కలిసిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలను ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏడేండ్ల బాలికపై లైంగికదాడి ?

పోలీసుల అదుపులో ముగ్గురు.. అందులో ఇద్దరు మైనర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఏడేండ్ల బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని ఓ కాలనీకి చెందిన ఏడేండ్ల మైనర్ బాలికపై ముగ్గురు యువకులు లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా విషయం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగి బాధ్యులైన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. అందులో ఇద్దరు యువకులు మైనర్లుగా ఉన్నారు. ఈ ముగ్గురు యువకులు కూడా బాధితురాలి కుటుంబానికి దగ్గర బంధుత్వం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు సమగ్ర విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

మహిళా అభివృద్ధి.. సమాజ అభివృద్ధి



సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు

నవతెలంగాణ-హాలియా

మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మహిళా అభివృద్ధి జరిగితేనే సమాజాభివృద్ధి జరుగుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు అన్నారు. హాలియాలో 12వ వార్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు పాలకులు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి మహిళల పట్ల చిన్నచూపే చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు శ్రీ లేనిదే సమాజం లేదని సమాజంలో సగభాగం స్త్రీలదేనన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడలుగా చేసిందని దీనివల్ల మహిళా కార్మికులు మరియు కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తపరిచారు కార్పోరేట్ కుట్రలో భాగంగా సీరియల్ వైపు దృష్టి మళ్లించకుండా సీరియస్‌గా రాజకీయాలని అర్థం చేసుకొని రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అప్పారెడ్డి జవా వెంకట్ రెడ్డి వెంపటి శ్రీను మారం రవీందర్ హరిలాల్ కు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రేవల్లి వెంకటేశ్వర్లు కట్టుం ఎంకన్న రెడ్డి మల్ల సురేష్ ఖాసీం పొదిలి వెంకన్న కారంపొడి ధనమ్మ జటావత్ రవి నాయక్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

బెల్లి యాదయ్యకు అలిశెట్టి అవార్డు

నవతెలంగాణ-నకిరేకల్



ప్రగతిశీల కవితా ప్రస్థానంలో అవిరళ కృషి చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా. బెల్లి యాదయ్య అలిశెట్టి ప్రభాకర్ పురస్కారానికి వన్నెతెచ్చే వ్యక్తి అని ప్రెస్ అకాడమీ పూర్వ అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్ పట్టణం ఫిలింభవన్‌లో నిర్వహించిన అలిశెట్టి స్మారక రాష్ట్రస్థాయి పురస్కార సభలో ముఖ్య అతిథిగా అల్లం నారాయణ పాల్గొని ప్రసంగించారు. అతిథుల సమక్షంలో డా.బెల్లి యాదయ్యకు పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, అలిశెట్టి పురస్కార కమిటీ సభ్యులు గాజోజు నాగభూషణం, కూకట్ల తిరుపతి, అన్నవరం దేవేందర్, బూర్ల వేంకటేశ్వర్లు, సి.వి.కుమార్, కందుకూరి అంజయ్య, ప్రజా గాయకులు చింతల యాదగిరి, పాటల వెంకన్న, విప్లవ్‌కుమార్, విజయ్, జర్నలిస్టులు క్రాంతి, కంభాలపల్లికృష్ణ, ప్రభుత్వ డిగ్రీ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డా. కె.సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వఉంచిన మద్యం పట్టివేత

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని బొజ్యా తండాకు చెందిన సభావాత్ సునీల్ అక్రమంగా తన ఇంట్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నాడనే పూర్తి సమాచారంతో ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించి 90 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామం నుంచి అశోక్ లేలాండ్ వాహనంలో 50 కిలోల చొప్పున 80 బస్తాలను లోడ్ చేసుకోని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. అందులో 80 బస్తాలలో సుమారు 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. వాహనం డ్రైవర్ మచ్చ రవిని అదుపులోకి తీసుకోని విచారించగా పోతినేని శ్రీనివాస్‌రావు ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు

- మల్టీ జోన్ 2 ఐజీ సత్యనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సంక్రాంతి పండుగ సందర్భంగా హైద్రాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నట్లు మల్టీజోన్ 2ఐజీ సత్యనారాయణ పేర్కొన్నారు. జాతీయ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి ఆదివారం. చిట్యాలలో పర్యవేక్షించారు.రోడ్ల మీద వాహనాలు నిలవకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. రహదారిపై ముఖ్యంగాబ్లాక్ స్పాట్‌ల వద్ద భద్రతాచర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వీరి వెంట నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్ఐ వీరశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల స్నేహబావం పెంపొందుతుందని అన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు శౌరి నాయక్, లాలు నాయక్, పాండు నాయక్, మునినాయక్, బుజ్జి నాయక్, బిచ్యాలు నాయక్, సీతారాం నాయక్, బాలకృష్ణ, తులసీరాం, అర్జున్, నాగ, వస్సి, క్రీడాకారులు పాల్గొన్నారు.

వాకిటి అంజమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి అంజమ్మ మృతి బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం గొల్లపల్లి గ్రామంలో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట నక్కనమోని శ్రీను యాదవ్,చాట జంగయ్య, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో పాడిపంటలతో, ప్రభుత్వ పథకాలతో పండుగలన్నీ ఆనందంగా జరుపుకున్నామన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మార్పు మార్పు అన్న కాంగ్రెస్ పాలనలో ఏడాది, పండుగలు మారుతున్నాయి తప్ప కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ఈ సంక్రాంతి పండుగతో అయినా రేవంత్ పాలనకు కనువిప్పు కలిగి అభివృద్ధికి అడుగులుపడాలని కోరుకుందామన్నారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను జరుపుకోవాలన్నారు. ప్రధానంగా ఈ పండగ సందర్భంగా పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-నూతనకల్



రోడ్డు నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని స్థానిక ఎస్ఐ మహేంద్రనాథ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధనలో పాటిస్తూ పరిమిత వేగంతో బస్సులను నడపాలని సూచించారు. వాహనాన్ని నడిపేటప్పుడు ఫోన్లో సంభాషించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భారంగా.. పండుగలు

- యంత్రాల వాడకంతో.. కూలీలకు తగ్గిన వ్యవసాయ పనులు
- పనులు లేక పైసలకు కటకట
- పెరిగిన నిత్యావసరాల ధరలు
- కరువైన పిండి వంటలు



నవతెలంగాణ-మునగాల

పేదప్రజలకు పండుగలు భారంగా మారాయి. ఇబ్బడి ముబ్బడిగా నిత్యావసరాల ధరలు పెరిగి పోవటంతో పేదలు కష్టాల పాలౌతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు నిత్యావరాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పండుగల వేళ పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారు. ఆకాశాన్ని అంటుతున్న ధరలతో పండుగలు ఎలా జరుపుకునేదని పేదలు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ వస్తువు పట్టుకున్నా ధరలు భగ్గు మంటున్నాయని పలువురు మహిళలు తెలుపుతున్నారు. చాలీచాలని కూలీ డబ్బుతో కుటుంబాలు ఎల్ల దీస్తున్నామని బాధపడుతున్నారు. కూలీ పనులు కరువై తిప్పలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిరంతరం వ్యవసాయ పనులు దొరికేవి. నాటుకు పోలాల్లో కల్పుతీసే పనులకు, వరికోతలకు వెళ్ళేవారు. ప్రస్తుతం నూటికి 80శాతానికి పైగానే రైతులు నాట్లు వేసే పద్ధతిని మాని డ్రమ్ సీడర్ లేక ఎదజల్లే విధానాన్ని అనుసరిస్తున్నారు.

ఇంకా వరికోతల పనులు కూడా లభించటం లేదంటున్నారు. వరి కోతలకు యంత్రాలు రావటంతో కూలీలకు పనులు కరువైయ్యాయి. దీంతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి దమనీయంగా మారింది. యంత్రాలు రాక ముందు వ్యవసాయ కార్మికుల కు ఏడాది పొడవునా ఎదో ఒక రకం పనులు నిత్యం దొరికేవి. ఆనాడు మహిళలు నాట్లకు కోతలకు వెళ్ళితే 10 నుండి 12 బస్తాల ధాన్యం లభించేవని అంటున్నారు. మగ కూలీలు వరాలు, నారు పంచటం, కల్పు తీసే పనులు, వరి కల్లాల కుప్పల నూర్పిడి పనులకు వెళ్ళితే సుమారు 10 నుంచి 15 బస్తాల ధాన్యం వచ్చేది. భార్య భర్తలకు మంచి కూలీ ల భించేది. ఏడాది పొడవునా తిండికి తిప్పలు లేకుండా అయ్యేది. ఇటీవలి కాలంలో వ్యవసాయంలోకి యంత్రాలు రావటంతో కూలీల బతుకులు దుర్భరంగా మారాయి. నెలలో పది రోజులు కూడా పని దొరకటం లేదని వాపోతున్నారు. ఉపాధి పనులకు వెళ్ళితే వంద రూపాయల కూలీ మాత్రమే ఇస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమకు పూట గడవటమే ఇబ్బందిగా వుందంటున్నారు. వందలకు వందలు ఖర్చులు పెరిగి పోవడంతో పండుగలు భారంగా మారాయని వాపోతున్నారు.

పెరిగిన నిత్యావసరాల ధరలు..

మార్కెట్‌లో అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగి పోయాయి. పిండి వంటలు చేసుకునే ఆర్థిక స్తోమత తమకు కరువైందని పేదల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పు నుంచి పప్పు వరకు, బియ్యం నుంచి బెల్లం వరకు ఎదీ కొనే పరిస్థితి లేదు. క్యాలిటి బియ్యం కొనలేక రేషన్ బియ్యమే తింటున్నామని, ఆరు కిలోల రేషన్ బియ్యం 15 నుంచి 20 రోజుల వరకే తిండికి సరిపోతున్నాయని. ఆ బియ్యంతోనే నెల రోజులు కాలం వెళ్ళదీస్తు న్నామని మునగాల ఎస్సీ కాలనీ వాసులు తెలుపుతున్నారు. సాంబ మసూరి బియ్యం కిలో రూ.55, ఎండు మిరపకాయలు కిలో రూ.150 నుంచి రూ.200, పల్లీ, సన్ ఫ్లవర్, పామాయిల్ వంట నూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వివిధ రకాల ఆయిల్ ధరలు125 నుంచి 165 వరకు పెరగటం పొయ్యి మీదికి పెనం రావటం లేదు. ఇంకా మంచి శనగ పప్పు రూ.100 నుంచి రూ.120 వరకు, కంది పప్పు కిలో రూ.140 పెసర పప్పు కిలో రూ.120, మినప గుండ్లు కిలో రూ.120, ఎల్లి పాయలు కిలో రూ.150 నుంచి రూ.200, అల్లం కిలో రూ.150, ఇడ్లీరవ్వ కిలో రూ.50, పల్లీలు కిలో రూ.120, గోధుమ పిండి కిలో రూ.60, బెల్లం కిలో రూ.70 ఇలా అన్ని రకాల సరుకుల ధరలు మండి పోవటంతో పేదలు పిండి వంటలు చేసుకోలేక సతమ తమౌతున్నారు.

వ్యవసాయ పనులు లేవు: కిన్నెర వెంకన్న (కూలీ- మునగాల)



గతంలో వ్యవసాయ పనులు చేతి నిండా దొరికేవి. ప్రస్తుతం వరి కోతలకు యంత్రాలు రావటంతో కుప్ప నూర్పిడి పనులు కరువయ్యాయి. చిన్న చిన్న పనులు దొరికితే కూలీకి వెళ్ళి కుటుంబం వెళ్లదీస్తున్నాము. కొంత మంది వ్యవసా య కూలీలు సుతారీ పనులకు వెళ్ళుతున్నారు. చాలీచాలని పనులతో పొట్ట గడవటం లేదు. ప్రభుత్వం వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి.

నాటు పనులు కరువైయ్యాయి: లంజేపల్లి సంతోషమ్మ-మునగాల



రైతులు మొత్తం నాట్లు వేయకుండా వడ్లు చల్లు కుంటున్నారు. కొంతమంది యంత్రాలతో నాటు వేయించుకుంటున్నారు. దీంతో మాకు పొలం పనులు దొరకటం లేదు. వరి కోతలను కూడా యంత్రాలతో కోయించటంతో ఇబ్బందులు పడుతున్నాము. గతి లేక ఉపాధి కూలీకి వెళ్లినా రోజుకు వంద రూపాయలు కూడా రావటం లేదు. చేతిలో పైసలు లేక పండుగలు కూడా చేసుకోలేక పోతున్నాము.

ధరలు పెరిగి పోయాయి:

ఎల్.రాంబాయమ్మ మునగాల



అన్నింటికి ధరలు పెరిగి పోయా యి.పూట గడవటమే ఇబ్బందిగా వుంది.ఇలాంటి పరిస్థితుల్లో పం డుగలు ఎలా జరుపుకోవాలి. పిండి, నూనెల ధరలు భగ్గు మంటు న్నాయి. ఎది కొనలేకపోతున్నాము. ప్రభుత్వాలు ధరలను నియంత్రించాలి.



బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం..

రూ.300 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో పాఠశాల

- నేరేడుచర్ల షాదీఖానా నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు
- అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి రూ.12వేలు, రైతు కూలీలకి రూ.12వేలు
- రూ.18.58 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

బడుగు బలహీన వర్గాల పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా గడ్డిపల్లి గ్రామంలో రూ.300 కోట్లతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకి శంఖుస్థాపన చేసుకున్నామని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రూ.18.57 కోట్లతో పలు అభివృద్ధి పనులకి నేరేడుచర్ల మున్సిపాల్టీ అలాగే మండల పరిధిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేశారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.2.79 కోట్లతో శివాలయం, బైపాస్ ఆర్చి వద్ద జాన్ పహాడ్ ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి హుజుర్నగర్ ఆర్‌అండ్‌బీ రోడ్డుకి మంత్రి శంఖుస్థాపన చేశారు.

జాన్ పహాడ్ రోడ్డులో రూ.52 లక్షలతో జాన్ పహాడ్ రోడ్డు నుండి పీహెచ్‌సి సెంటర్ వరకు సీసీ రోడ్డు, అలాగే రూ.1.50 కోట్లతో హిందూ శ్మశాన వాటిక నుండి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్ నిర్మాణ పనులకి, రూ.1.50 కోట్లతో నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. నేరేడుచర్లలో షాదిఖానా నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు చేస్తు స్థలం సేకరించాలని అధికారులకు సూచించారు. దిర్శించర్ల గ్రామ పంచాయతీ వద్ద రూ.3.38 కోట్లతో దిర్శించర్ల నుండి ముత్యాలమ్మకుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖు స్థాపన చేశారు. రూ.1.39 కోట్లతో నేరేడుచర్ల మార్కెట్ వద్ద మార్కెట్ నుండి జాన్ పహాడ్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకి, 38 లక్షల రూపాయలతో మార్కెట్ నుండి యన్‌టిఆర్ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకి మంత్రి శంఖుస్థాపన చేశారు. తదుపరి శిశు మందిర్ వద్ద రూ.30 లక్షలతో గ్రంధాలయ నిర్మాణ పనులకి, రూ.2.84 కోట్లతో ఆర్ 3 కాల్వ నుండి ఆరవ వార్డ్ కల్వర్ట్ వరకు, రూ.40 లక్షలతో టౌన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులకి శంకుస్థాపన చేశారు. తదుపరి నేరేడుచర్ల పరిధిలో శాంతినగర్, కమలనగర్‌లలో రూ.2 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకి శంకుస్థాపన చేశారు. రూ.70 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు కల్లూరు గ్రామంలో మంత్రి చేశారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కొరకు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం నిజాయియిలీగా, పారదర్శకంగా 24 గంటలు పనిచేస్తుందని ఇలా ఒక్క సంవత్సరం కాలంలో ఇంత అభివృద్ధి, సంక్షేమం చేపట్టడం తన 30 ఏండ్ల రాజకీయ చరిత్రలో చూడలేదని మంత్రి తెలిపారు. కోదాడ హుజూర్ నగర్ ప్రాంతాల ప్రజలు చూపెడుతున్న అభిమానాన్ని, ఆప్యాయతలను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రుణం కోసం తీర్చుకుంటానన్ని మీకు ఏ సమస్య ఉన్న మీ ఉత్తమన్నకి చెప్పాలని తెలిపారు. తదుపరి కబడ్డీ పోటీలను ప్రారంభించి వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత చదువు తో పాటు ఆటలపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ మరియు మండల అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి కొనతం వెంకటరెడ్డి హుజూర్ నగర్ ఇంచార్జి ఆర్ డి ఓ సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూర ప్రకాష్, వైస్ చైర్మెన్ సరిత, ఆర్ అండ్ బీ ఈఈ సీతారామయ్య మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, తహసీల్దార్ సైదులు, వ్యవసాయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి ఆర్ అండ్ బీ డీఈ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

వివాదాలకు, గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను కలిసి మెలిసి సంతోషంతో జరుపుకోవాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని, మహిళలను గౌరవించాలని పేర్కొన్నారు. ఉత్సవాల నిర్వహణలో సంప్రదాయ పండుగల ఏర్పాట్లలో యువత ఆదర్శంగా ఉండాలన్నారు. సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపుతూ ఏమార్చి మహిళా మెడలో నుండి అభరనాలు దొంగలించే అవకాశం వుందని పేర్కొన్నారు. కావున మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనుమానితులు ఉంటే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు . దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలని పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. తాళం చెవి వెంట తీసుకెళ్లాలని, విలువైన వస్తువులు అభరానాలు నగదు భద్రపరచుకోవాలని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసంధానం చేసుకోవాలని పేర్కొన్నారు.

మిత్రుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని నామవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుని కర్మల నిమిత్తము అతని మిత్రులు మృతుని భార్య భాగ్యలక్ష్మికి కుమారుడు చెవుల మహేష్‌కు ఆదివారం రూ.10,500 అందజేశారు. అందజేసిన వారిలో సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే సైదులు, గట్టు శ్రీనివాసు, వాసా వెంకటేశ్వర్లు, మేస్త్రీలు పాల్గొన్నారు.

నిబంధనలను పాటించని బస్సులపై జరిమానా

నవతెలంగాణ-కోదాడ టౌన్

జాతీయ రోడ్డు భద్రత మాత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం అంతర్రాష్ట్ర సరిహద్దు రవాణా చెక్పోస్ట్ వద్ద ప్రయివేటు బస్సులను తనిఖీలు చేసి నిబంధనలను పాటించని బస్సులపై పన్నులు మరియు కాంపౌండింగ్ ఫీజులు కలిపి రూ.1,84,130 జరిమానాలను విధించారు. అదేవిధంగా రోడ్డు భద్రత పాటించవలసిన నియమ నిబంధనలపై వాహన యజమానులకు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఐ శ్రీనివాస్, ఏఎంవిఐలు సాయి ప్రసాద్, కానిస్టేబుల్స్ చిన్ని బాబు, అశోక్, దేవేందర్, చెక్ పోస్ట్ సిబ్బంది నాగరాజు, రాజకుమార్, సైబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి పిచ్చమ్మ సేవలు మరువలేనివి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-చిలుకూరు



కమ్యూనిస్టు పార్టీకి మంచి కార్యకర్తను, జిల్లా కార్యదర్శిని అందించిన ఘనత బెజవాడ పిచ్చమ్మదని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం మండలంలోని బేతవోలు గ్రామంలో బెజవాడ పిచ్చమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత నెలలో పిచ్చమ్మ చనిపోవడం వలన రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నందున రాలేకపోయాను అని ఆవేదన వ్యక్తం చేశారు. పిచ్చమ్మ కన్న ముగ్గురు కొడుకులలో పెద్ద కుమారుడు జిల్లా కార్యదర్శి స్థాయికి ఎదగటం పిచ్చమ్మ ప్రొద్దు బలవమేనని ఆయన కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తిచేసుకునేందుకు సహాయ సహకారాలు అందించిన పార్టీ కార్యకర్తల కృషి మరువలేనిది అన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి విషయంలో కార్యకర్తలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు కమ్యూనిస్టు పార్టీ నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు మేకల శ్రీనివాస్ బద్దం కృష్ణారెడ్డి నంద్యాల రామిరెడ్డి ఎస్ కే సాహెబ్ అలీ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా మరోమారు అలుగుబెల్లిని గెలిపించాలి

- ఇంటింటి ప్రచారంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు



నవ తెలంగాణ-సూర్యాపేట

వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఉపాధ్యాయ ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగు బెల్లి నర్సిరెడ్డి ని మరోసారి ఎమ్మెల్సీ గా భారీ మెజారిటీతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు పిలుపునిచ్చారు. నర్సిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. నిజాయితీ ,నిబద్ధత, నిరాడంబరత కలిగి సదా విద్యారంగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గత ఆరు సంవత్సరాల కాలం ఎమ్మెల్సీగా అనేక సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ ఇటు బయట జరిగే ఉపాధ్యాయ ఉద్యమాలకు, ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరంకృషి చేశారని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, ప్రధానో పాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ల, పండిట్, పిఈటి పదోన్నతుల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడంలో నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్సీ నిధులను వివిధ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించారని తెలిపారు.కావున మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి గెలిపించడంలో ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్, పూర్వ జిల్లా కార్యదర్శి సిహెచ్ వీరారెడ్డి, స్టడీ సర్కిల్ కన్వీనర్ రాంపల్లి శ్రీను, మోతె మండల అధ్యక్షుడు ఏలే సీనయ్య, కే రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

లింగగిరిలో రాష్ట్రస్థాయి కోలాటం పోటీలు

- ప్రథమ బహుమతి రూ.40 వేలు
- సంక్రాంతి క్రీడల కన్వీనర్ మహ్మద్ నిజామొద్దీన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్



మండలంలోని లింగగిరి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13, 14, 15 తేదీల్లో రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సంక్రాంతి క్రీడల కన్వీనర్ మహ్మద్ నిజామొద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 13వ తేదీన మధ్యాహ్నం హుజూర్‌నగర్ సీఐ జి. చరమందరాజు, ఎస్ఐ జి. ముత్తయ్య ఈ క్రీడలను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కోలాటం పోటీలు ఈ నెల 15న జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు రూ.500 కాగా ప్రథమ బహుమతి రూ. 40వేలు, ద్వితీయ, తృతీయ, చతుర్ధ బహుమతులు 30వేలు, 20వేలు, 10వేలుగా నిర్ణయించామని తెలిపారు. అలాగే 14వ తేదీన గ్రామ స్థాయిలో జరిగే ముగ్గుల పోటీల్లో పాల్గొనేవారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. దీనిలో చుక్కల ముగ్గు ప్రథమ బహుమతి పెద్ద మిక్సీ, ద్వితీయ బహుమతి 4 తులాల వెండి , డిజైన్ ముగ్గుల్లో ప్రథమ బహుమతి 6 తులాల వెండి, ద్వితీయ బహుమతి 4 తులాల వెండి, తృతీయ బహుమతి పట్టుచీర ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళల తాడులాగుట ప్రథమ బహుమతి 12 స్టీలు బిందెలు, ద్వితీయ బహుమతి 12 స్టీలు బాక్సులు ఇవ్వనున్నామన్నారు. చెస్ ఎంట్రీ ఫీజు రూ.200 కాగా ప్రథమ బహుమతి రూ.4116, ద్వితీయ బహుమతి రూ.3116, క్విజ్ ప్రథమ బహుమతి రూ. 3116, ద్వితీయ బహుమతి 2116, పాసింగ్‌బాల్ ప్రథమ బహుమతి రూ.2116, ద్వితీయ బహుమతి రూ.1516, లక్కీ సర్కిల్ పోటీలో ప్రథమ బహుమతి రూ.4116, ద్వితీయ బహుమతి రూ.2116 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు 15వ తేదీ సాయంత్రం 6గంటలకు క్రీడల ముగింపు కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

జాగ్రత్తగా జాతీయ రహదారిని దాటాలి

నవతెలంగాణ-మునగాల

సంక్రాంతి పండుగ అనంతరం కూడా 65 నెంబర్ జాతీయ రహదారిని దాటే సమయంలో ప్రజలు అతి జాగ్రత్తగా వుండాలని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాలరద్ధి బాగా పెరిగిందని, హైదరాబాద్ నుండి విజయవాడ వైపు కార్లు అధిక సంఖ్యలో వెళ్ళుతున్నాయని తెలిపారు. పండుగ అయిపోయిన మరునాడు నుంచి విజయ వాడ వైపు నుంచి హైదరాబాద్‌కు వాహనాల రద్ధి బాగా వుంటుందని గుర్తుచేశారు. మునగాల స్టేషన్ పరధిలోమాధవరం చివర నుంచి ఆకుపాముల సబ్ స్టేషన్ వరకు 22 కిలోమీటర్ల పొడవున జాతీయ రహదారి విస్తరించి వుందని చెప్పారు. సూర్యాపేట కోదాడ వైపు నుంచి బస్‌దిగి వచ్చే ప్రయాణీకులు ఆయా గ్రామాల ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు. రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం వుందని గుర్తుచేశారు. నేలమర్రి, ఇందిరానగర్, మొద్దుల చెరువు, కలకోవ, తాడువాయి, మునగాల, ముకుందాపురం, ఆకుపాముల గ్రామాల వద్ద రోడ్డు క్రాసింగ్‌లు వున్నాయన్నారు. ఇప్పటికే హైవేలపై క్రాసింగ్‌ల వద్ద ట్రాపిక్ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రయాణీకులు రాంగ్ రూట్‌లో వెళ్ళరాదని సూచించారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రజలు పోలీసుల హెచ్చరికలను పాటించాలని ఆయన కోరారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

నవతెలంగాణ-కోదాడ టౌన్

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ సంక్రాంతి పండుగ అని కోదాడ మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్యలు అన్నారు. ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ సంఘం కార్యాలయం ఆవరణలో కోదాడ పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేసి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ కొల్లా ప్రసన్న లక్ష్మీ కోటిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, చంద్రిక, భారతీ, ఉషారాణి, వీరబాబు, పోటు రంగారావు, భ్రమరాంబ, శోభారాణి, బిక్షం పాల్గొన్నారు.

వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

- జాయింట్ కలెక్టర్ పి.రాంబాబు



నవతెలంగాణ-సూర్యాపేట

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత వివేకనంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వివేకానందుని సందేశాలు విన్నంత మాత్రాన సరిపోదని వాటిని యువత ఆచరించాలని తెలిపారు. అనంతరం వివేకానందుడి వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.మిమిక్రీ ఆర్టిస్ట్ నరేందర్ దేవరకొండ వివేకానంద మీద రచించి పాడిన పాట ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, యువజన క్రీడ యోజన అధికారి రామ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి పర్వతం శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, తళ్ళమల హసేన్, చలమల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, గౌస్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు జయహెూ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూల మాలలు వేసి ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు గిలకత్తుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జయహెూ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిలుకల ప్రకాష్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశ్, రామచంద్ర గౌడ్, మహేష్, ఉపేంద్ర చారి, నేతాజీ, మహేష్, కమల్, కాకి వెంకట్ రెడ్డి, కమల్, గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: స్వామి వివేకానంద జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో వివేకానంద స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగన్న మధుసూదన్ రెడ్డి, నెహ్రూ గౌడ్ కిరణ్ గంగాధర్, రవి, కొమరయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: స్వామి వివేకానంద ఆదర్శనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఇందిరాసెంటర్లో వివేకానందుడు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య, సులువ చంద్రశేఖర్, నాగరాజు, భూషణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

మునగాల: మండల పరధిలోని నర్సింహుల గూడెం గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ది నాగరాజు, ఎఆర్ ఎస్ఐ మొ గిలిచర్ల ఉపేందర్ మాట్లాడారు. అనంతరం యూత్ ఏడవ వార్షికో త్సవం సందర్భంగా గ్రామ మేని ఫెస్టో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షులు తొండల శ్రీకాంత్, నాయకులు మెంటే బోయిన కృష్ణ, మాజీ అధ్యక్షులు,ముసుకు రాజే ష్,అధ్యక్షులు మజీద్, ఉపాధ్యక్షు లు ముసుకు ఫణిందర్, మూసు కు అనిల్,ఉయ్యాల ఉమేష్, అభి లాష్, దోడ్ల మహేష్,వినయ్, పెద్ది సంపత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎస్): మండల పరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు ఇరుగు మధుకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కోడి ఉపేందర్ ,ఇరుగు అశోక్ ,ఇరుగు కర్ణకర్ ,కోడి ఉదయ్,నారపాక శ్రీను, ఇరుగు మనోజు, సారగుండ్ల ఉపేందర్, చైతన్య యువజన సంగ సభ్యులు ఇరుగు మధు ,మూరగుండ్ల మధు ఒంటెపాక శివ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే వేములవీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణంలోని లవణం సాయికుమార్ తండ్రి లవణం చంద్రమౌళి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేములవీరేశం ఆదివారం భౌతికకాయాన్ని సందర్శించారు. కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్, నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్ ఎండినాసర్,జెల్లా వెంకటేష్, రామిని రమేష్, ఎండి.అక్రమ్, సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్ కొమ్ము శేఖర్, పల్లపు రవి, ఎండి జానీ, చిత్తరంజన్‌దాస్, మున్ని, గంగాపురం శంకర్, కేశవదాస్ ఉదయ్, గుంటి శీను తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గంలో 5వేల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇస్తే ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో ఆలేరు నియోజకవర్గంలో 5వేల ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. ఆదివారం, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాధిత్య భవనంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లాల అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ముందస్తు సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.చాలా రోజులు నుండి చాలా మంది డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం వేచిచూస్తున్నారని, ఈ ప్రజాప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కోరారు.



సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-భువనగిరి

స్వచ్ఛభారత్ - స్వచ్ఛ తెలంగాణ - స్వచ్ఛ భువనగిరి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించడం అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మహిళలు అందరూ అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. 1వ స్థానంలో బోరిగం రాధిక, 2వ స్థానంలో శాగంటి శ్రీలక్ష్మి, 3వ స్థానంలో ఎంగి స్వప్న , 10 కన్సోలేషన్‌లో నిలిచిన వారికి, పాల్గొన్న 176 మహిళలందరికీ బహుమతులను శాసనసభ్యులు , చైర్పర్సన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవేస్ చిస్తి, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ కొండల్‌రావు, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడతాయని ఎస్సై జె.జగన్ అన్నారు.ఆదివారం మండంలోని పుట్టపాకలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ 3 వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఈ ఎస్ఐ మాట్లాడారు.ఆటలు ఆరోగ్యం పాటు, మానసికోల్లాసం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు,పుట్టపాక మాజీ ఎంపీటీసీ మర్రి వసంతనర్సిరెడ్డి,గ్రామ కార్యదర్శి పిట్ట రాములు,మండల కమిటీ సభ్యులు శివశట్టి లాలయ్య,రావిరాల మల్లేష్,మాజీ ఉపసర్పంచ్ వర్కల చంద్రశేఖర్,డీవైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగోని అమరేందర్,మండల కార్యదర్శి గాజుల మహేష్,మాజీ వార్డు సభ్యులు కొత్త శ్రీకాంత్,పిట్ట రామచంద్రం,మర్రి జంగారెడ్డి,గాజుల అంజయ్య,జోకు మహేష్, చెరుకు వెంకటేష్,అయితరాజు లింగస్వామి, కర్నాటి నరేష్,వంగూరి సాయి కిరణ్,సింగపంగ సుధాకర్,కర్నాటి శ్రవణ్ , ఈదుల విక్రమ్ క్రీడాకారులు, ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



బియ్యం అందజేత

నవతెలంగాణ-మోటకొండూరు

ఇటీవల మండలంలోని చాడ గ్రామానికి చెందిన గంధమల్ల లక్ష్మి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మాతృ సేవా సమితి సభ్యులు ఆదివారం పరామర్శించారు.మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాతృ సేవసమితి సభ్యులు గుర్రాల రమేష్ ,ఏలూరు అశోక్, యాటరామచందర్,వెంకటేష్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి , సొప్పరి సైదులు ,రావులపల్లి సతీష్, కొత్తోజు రవి, మహ్మద్‌యూనిస్ , పట్నం సాయిలు, దాసు, రాజు, అనిల్,దేవేందర్ పాల్గొన్నారు.

ధర్నా కరపత్రం విడుదల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అండర్ పాస్ నిర్మాణ చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ధర్నా కరపత్రాన్ని భువనగిరి మండలం రామచంద్రపురం గ్రామంలో అండర్ పాస్ సాధన కమిటీ కన్వీనర్ సిల్వర్ ఎల్లయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర జాతీయ రహదారి దాటడానికి తక్షణమే అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు.అండర్‌పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిల్వర్ మధు ,కళ్లెం సుదర్శన్‌రెడ్డి, కే.వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ,బి.రాములు,భిక్షపతి, చంద్రమౌళి ,పుష్ప,రాములు, పాండు, అశోక్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, పారిజాత పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భోగి, మకర సంక్రాంతి సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహలతో సంక్రాంతి జరుపుకోవాలనీ, సంక్రాంతి సందర్భంగా ఆయన జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు హేయమైన చర్య

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆ పార్టీ మండలకన్వీనర్ నర్రి నరసింహ ఉన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రజావ్యతిరేక పాలన చేస్తుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పార్టీ ఆఫీసులపై దాడి చేయడం ఆ ప్రజాసామిక చర్య అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే దాడికి ప్రతి దాడి చేయడానికి బీఆర్ఎస్ వెనుకాడదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కట్టెల భిక్షపతి, పానుగోతు పాండురంగ, గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరుభిక్షం, తెలంగాణ భిక్షం, బోడరాజు, రాచకొండ గిరి, సోమనబోయిన చందు, రాసాల వెంకటేష్, చిలివేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆదివారం, సైనిక గ్రూప్ ద్వారా త్రివిధ దళాలు, స్టేట్ పోలీస్ ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉన్నవారి కోసం మీకు మేము అండగా ఉన్నామని సైనిక గ్రూప్ వాళ్ళు సోషల్ మీడియా ద్వారా వివిధ జిల్లాలలో ఉన్న పేద విద్యార్థులను పరిగణలోకి తీసుకొని దేశ సేవలో చేరాలనుకునే పేద విద్యార్థుల కోసం సైనిక గ్రూప్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బండారి ప్రసాద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా భారత సైన్యంలో చేరాలనుకునే పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సైనిక గ్రూప్ ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం నాకు చాలా ఆనందంగా ఉంది అని, ఈ సైనిక గ్రూప్ ద్వారా ఇప్పటిదాకా 100 మందికి పైగా భారత సైన్యంలో చేరడం చాలా సంతోషకరమైన విషయం అలాగే ఇంకా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరైతే భారత సైన్యములో చేరాలనుకునే పేద విద్యార్థులకు అండగా ఉండడం, అలాగే వాళ్లకు కావాల్సిన స్టడీ మెటీరియల్, జిల్లాల వారీగా వారికి అందించడమే సైనిక గ్రూపు లక్ష్యం అని అన్నారు. దాని నిర్వాహకులు చౌహన్ కృష్ణ, లోకేష్ లని ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య అభినందించారు.



కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం రామక్రిష్టాపురం గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ నాయకులు అచ్చిరెడ్డి తండ్రి మరణించారు. కుటుంబ సభ్యులను గౌస్‌నగర్ గ్రామంలో మరణించిన కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి కుటుంభాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు.



యువతకు స్వామి వివేకానంద గొప్ప మార్గదర్శకులు

నవతెలంగాణ-చౌటుప్పల్

నేటి యువతకు స్వామి వివేకానంద గొప్ప మార్గదర్శకులని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆదివారం పట్టణకేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం భవనంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్వామివివేకాంద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు వినయ్‌కుమార్, బడుగు శ్రీరాములు, గోళి శ్రీను, గోశిక నర్సింహా, గుర్రం పాండురంగం, గోశిక బాలరాజు, బడుగు జయప్రకాశ్, బాలనర్సింహ, రవీందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

- బీఆర్ఎస్ మహాధర్నా నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసిన పోలీసులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బీఆర్ఎస్ కార్యాలయంపై శనివారం జరిగిన దాడిని నిరసిస్తూ, ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మహాధర్నాకు పిలుపునిచ్చింది. ఈ ధర్నా నేపథ్యంలో భువనగిరి రాచకొండ కమిషనరేట్ డీసీపీ రాజేష్‌చంద్ర ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చర్యలు చేశారు. ముఖ్య నాయకులను ఇంటి వద్దనే హౌస్ అరెస్టు చేశారు. అయినప్పటికీ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పోలీసుల కళ్ళు కప్పి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు. అదే సందర్భంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తుండగా, కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. సుమారు అరగంటకు పైగా ధర్నా చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అరెస్టు చేసి, వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలను వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పైళ్ల శేఖర్‌రెడ్డి వెంట మాజీ రైతు సమన్వయ సమితి చైర్మెన్ కొలుపుల అమరేందర్, జనగాం పాండు, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, యూత్ నాయకులు పెంట నితీష్, నాగారం సురేష్, మండల నాయకులు ఉన్నారు. అదే సందర్భంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలు వినాయక చౌరస్తా వద్ద మెరుపు ధర్నా నిర్వహించారు. వారిని పోలీసులు అడ్డగించి, అదుపులోకి తీసుకున్నారు. కార్యకర్తలను నాయకులను బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్నబీఆర్ఎస్ శ్రేణులు బీబీనగర్ పోలీస్‌స్టేషన్ వైపు వెళ్లారు. కాగా భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామా మల్లేశ్‌ను ఇంటి వద్ద హౌస్ అరెస్టు నిర్వహించి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని యాదగిరిగుట్టలో అరెస్టు చేశారు.బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాసును ఆయన ఇంటి వద్ద హౌజ్ అరెస్టు చేశారు. ప్రిన్స్‌చౌరస్తా వద్ద బీఆర్ఎస్ చెందిన మాజీ సర్పంచులు సుమారు గంటకు పైగా ధర్నా నిర్వహించారు. పోలీసులు వారిని వారించేందుకు పోలీస్ బెటాలియన్ వ్యాన్లను తీసుకువచ్చి కార్యకర్తలను డీసీఎంలో లెక్కించి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.



జిల్లా కేంద్రానికి వచ్చే రహదారుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు....

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారులను పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు జిల్లా కేంద్రంలోకి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ముందుగానే పథకం ప్రకారం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు భువనగిరి జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, సీఎం డౌన్ డౌన్.. ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఉదయం 10 గంటలకు ప్రారంభమైన అరెస్టుల పర్వం మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. ఆదివారం సాయంత్రం తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ నేపథ్యంలో పోలీసులు సాయంత్రం వరకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జడల అమరేందర్, జక్క రాఘవేందర్‌రెడ్డి, సిలువేరు మధు, ఓం ప్రకాష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్యయాదవ్, అజీముద్దీన్, అబ్బగాని వెంకట్‌గౌడ్, అంకర్ల మురళి, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మాదుగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జిట్టా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- జిట్టా ఆశయాలను కొనసాగిద్దాం
- ఉద్యమ నాయకుడు కోదండరాం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణ కేంద్రంలోని రైతు బజార్ సమీపంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉద్యమ నాయకుడు కోదండరాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై జిట్టా కుటుంబసభ్యులతో కలిసి విగ్రహావిష్కరణ చేశారు.అనంతరం విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, తెలంగాణపోరు బిడ్డ, స్వామి వివేకానందుడి ఆశయంతో ఎంతోమంది యువతి యువకులను సంఘటితం చేసి ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దారని, గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలంగాణ అస్తిత్వాన్ని చాటి చెప్పిన ఘనత చెట్ల బాలకృష్ణ రెడ్డికే దక్కుతుందని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు, ఉద్యమ నాయకులు, జిట్టా యువజన కమిటీ సభ్యులు,కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి

నవతెలంగాణ-చౌటుప్పల్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి తెలిపారు.ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందనస్కూల్ ఆవరణలో ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు, ఆటలపోటీలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందమైన రంగవల్లులను అలంకరించారు. పోటీల్లోని విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. చట్టసభల్లో 33శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళలు ఎదుర్కొనే అనేక సమస్యలపై గొంతెత్తి ఎదురించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షురాలు చింతకింది శారద, జిల్లా కమిటీ సభ్యురాలు దొడ్ల ఆండాలు, బత్తుల జయమ్మ మహిళలు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహిళలు పోరాడాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహిళలు ముందుండి పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో డీవైఎఫ్ఐ, ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులపోటీలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగులతో అందమైన ముగ్గులు వేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ బహుమతులు అందజేశారు. అనంతరం వెంకటేశ్ మాట్లా డుతూ దేశంలో అన్ని రంగాల్లో ముందుండి పోరాడి సాధించిన ఘనత మహిళలకు ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, తొర్పునూరి మల్లేశ్, ఎమ్.డి. ఖయ్యుమ్, కొండె శ్రీశైలం, తొర్పునూరి సైదులుగౌడ్, మహిళాసంఘం నాయకురాళ్లు బత్తుల జయమ్మ, దొడ్ల ఆండాలు, చింతకింది శారద, సునంద పాల్గొన్నారు.



విజ్ఞానవర్థినిలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహ భరితంగా రామన్నపేట మండల కేంద్రంలోని విజ్ఞాన వర్ధిని హై స్కూల్‌కు చెందిన 2004-2005 ఎస్సెస్సీ విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 20 ఏండ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనంద భాష్పాలతో ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో చేసిన అల్లరి, చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు కొప్పుల యాదగిరిరెడ్డి, పోతరాజు శంకరయ్య, నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు గోటూరి వెంకట సురేష్, బెతోజు సత్యనారాయణ, ఉయ్యాల భిక్షం, కృష్ణ, బూర్గు వెంకటేష్, ముబాషీర్, రఫీక్‌లను ఘనంగా సత్కరించారు.అంతకుముందు అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన పలువురు తోటి స్నేహితులకు, పాఠశాల కరస్పాండెంట్ అక్కినపల్లి వాసుదేవరావుకు నిమిషం పాటు మౌనం పాటించి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు రాపోలు వనజ, తడకమల్ల హరిత,కర్నెశ్వేత, రత్న గౌతమి, ముక్కాముల లివేందర్, బేతోజు శశిధర్, ముత్తినేని ఫణిందర్, బోయపల్లి ప్రేమ్‌కుమార్, గోకారం అశోక్, ఊట్కూరి రేణుక, భూపతి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ తుర్కపల్లి మండల అధ్యక్షునిగా శంకర్‌నాయక్

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ధర్మారం గ్రామానికి చెందిన ధనావత్ శంకర్ నాయక్‌ను నియమించారు.ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఆర్ అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి మండల అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మదర్‌డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాలా చైతన్య మహేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్, సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.పార్టీ బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దొంకని వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్,ధనావత్ మోహన్‌బాబు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టునాయక్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మండల ఉపాధ్యక్షుడు రాజారాం, సుదర్శన్‌గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాల రఘు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు అసద్‌బేగ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ సర్పంచులు బానోతు బాబు నాయక్, ఎలగల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోతు వినోద్ నాయక్, నాయకులు ధూప్‌సింగ్‌నాయక్, నరేందర్ నాయక్, జిట్ట కిషన్, చాడ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



గ్రామీణ క్రీడలతో మానసికోల్లాసం

- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

గ్రామీణ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడ్తాయని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ అన్నారు.ఆదివారం మండలంలోని జైకేసారం గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్స వాలలో భాగంగా క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి మాటా డారు. విద్యార్థి,యువత డ్రగ్స్, గంజాయి, చెడు అలవాట్ల బారిన పడకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 34 ఏండ్లుగా క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.యువత క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పార్టీ శాఖ కార్యదర్శి పోట్ల శ్రీనివాస్,వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బోదాసు వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్,దొడ్డి లింగస్వామి మాజీ వార్డు సభ్యులు మాధగోని మారయ్య, బండమీది యాదగిరి,డీవైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాలమాకుల రాకేష్,వనం విజయ్‌కుమార్ నాయకులు రుద్రగోని మధు,బొడిగె సైదులు,మాదగోని బాపూజీ,పెడకంటి రాజేష్,గంగదేవి లింగస్వామి,తూపాకుల సాయి, వినయ్,పల్లెశివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



టీచర్స్ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించండి

నవతెలంగాణ-భువనగిరి

టీచర్స్ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం భువనగిరి బంజారాహిల్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసిన నిస్వార్థ వ్యక్తి అయినా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఉద్యోగుల ఆర్థికపరమైన పెండింగ్ బిల్లులను వేంటనే క్లియర్ చేయాలని, పెండింగ్ డీఏను చెల్లించాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ వారికి కనీస వేతనం మినిమం బేసిక్ పే ఇవ్వాలని, సమ్మె కాలం జీతం చెల్లించాలని, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాపాధ్యక్షులు ఎ. వెంకటాచారి, కె.మమత, కోశాధికారి బి.ముత్యాలు, కార్యదర్శులు డి.స్వామి, ఎస్.సుధర్మారెడ్డి, కె.శ్రీనివాస్, పి.వెంకట్‌రెడ్డి, కంచి రవికుమార్,ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. కరుణాకర్, జి.బాలయ్య, జి.సిద్దులు, జి.వెంకటేశం పాల్గొన్నారు.



కమలం సారథి ఎవరో...?

- జిల్లా అధ్యక్ష పదవికి పోటాపోటీ
- బొమ్మలరామారం మండలం నుండి రేసులో దూసుకెళు_న్న రామిడి బాలకృష్ణారెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం

బీజేపీ జిల్లా కొత్త రథసారథి రాబోతున్నారు.వారంలో ఈ అంశంపై స్పష్టత రానుంది.ఇటీవల రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బూత్, మండల కమిటీల ఎన్నికలు పూర్తి చేశారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో జిల్లా నుంచి పోటాపోటీ పెరిగింది.ఇక బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, త్రిపుర ఏబీవీపీ నార్త్ ఈస్ట్ సెక్రెటరీగా పనిచేసి కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా పార్టీతో ఎదిగిన నేత పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ నేడు బీజేపీ జిల్లా అధ్యక్షుడి పోటీలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రామిడి బాలకృష్ణారెడ్డి అంచెలంచెలుగా ఎదిగిన నేత పార్టీ బలోపేతం కోసం ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు..పార్టీ ఆదేశాలను పాటిస్తూ,పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తున్నారు.బాలకృష్ణారెడ్డి 2006 నుంచి 2009 వరకు ఏబీవీపీ అబిడ్స్ జోనల్ ఇన్‌చార్జిగా, 2009 నుంచి 2011 వరకు ఫుల్ టైమ్ వర్కింగ్‌గా త్రిపుర రాష్ట్ర అగర్తల జిల్లా ఆర్గనైజింగ్‌గా సెక్రెటరీగా, 2011 నుండి 2014 వరకు వరంగల్, ఖమ్మం విభాగ్ ఆర్గనైజ్ సెక్రెటరీగా, 2015 వరకు వరంగల్ ఆఫీస్ ఇన్‌చార్జిగా, 2017 నుంచి 20 వరకు పంచాయతీరాజ్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్‌గా, 2020 నుంచి 23 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.నేడు జిల్లా అధ్యక్షుడి ఎన్నికల్లో పోటీలో నిలవనున్నారు.అధ్యక్షుడి కోసం తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.



భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి

భోగి, మకర సంక్రాంతి సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రజలకు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు.సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకు రావాలని, ఆనందోత్సాహలతో సంక్రాంతి జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజా హక్కుల కోసం నిర్వహించే ఉద్యమాలలో పాల్గొన్నాలని కోరారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

టీజీవో భవనానికి స్థలాన్ని కేటాయించాలని వినతి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నల్గొండ జిల్లా శాఖ అసోసియేషన్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆదివారం టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రటరీలు జనరల్ సెక్రెటరీ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా గంగాపురం మల్లేష్

నవతెలంగాణ-మోటకొండూరు



కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా గంగాపురం మల్లేశ్‌ను ఆదివారం ఎన్నుకున్నారు. రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి చేతుల మీదుగా మదర్ డెయిరీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మదార్‌గౌడ్,కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ ఆ పార్టీ నాయకుల సమక్షంలో మల్లేశ్‌కు నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ మండలనాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

సంక్రాంతి స్పెషల్.. హైదరాబాద్ టు ఆంధ్ర...

- జాతీయ రహదారిపై కొనసాగుతున్న వాహనాల రద్దీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాదులో నివాసం ఉన్నవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రయాణం కొనసాగిస్తున్నారు. రెండవ రోజు ఆదివారం సైతం వాహనాల జోరు కొనసాగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ కొనసాగుతూనే ఉంది. టోల్‌ప్లాజాలో మొత్తం 16 బూత్‌లు ఉండగా విజయవాడ వైపు 11 గేట్లను తెరిచిన టోల్‌ప్లాజా అధికారులు రెండు రోజుల నుండి 1,43,000 వాహనాలు వెళ్లినట్లు టోల్ ప్లాజా అధికారులు పేర్కొన్నారు. తూప్రాన్ పేట నుండి పంతంగి టోల్‌ప్లాజా వరకు వాహనాల రద్దీ భారీగా కొనసాగుతున్నది. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో యూటర్న్‌లు ఉండడంతో పట్టణ కేంద్రంలో భారీగా ట్రాఫిక్ జాం అవుతుంది. మొత్తం సంక్రాంతి పండుగ సందర్భంగా



టోల్‌ప్లాజా వద్ద అదనపు సిబ్బంది 100 మందిని టోల్ అధికారులు నియమించారు.165 మంది ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు 250 మంది మొత్తం 400 మంది పోలీసులు జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదం చేసుకోకుండా వాహనదారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ప్రతి మూడు సెకండ్లకు ఒక వాహనం చొప్పున టోల్‌ప్లాజా నుండి వెళ్తున్న పరిస్థితి కనబడుతుంది. వాహనాల రద్దీ నేపథ్యంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీసులు జాతీయ రహదారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. రాచకొండ ట్రాఫిక్ డీసీపీ మల్లారెడ్డి, యాదాద్రి డీసీపీ రాజేష్‌చంద్ర,చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పోలీసులు చేపడుతున్నారు.నల్గొండ జిల్లా కేతెపల్లి మండలం కొర్లపాడు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ సంక్రాంతి సెలవులు రావడంతో హైదరాబాదు నుండి నుండి ఆంధ్రావాసులు బయల్దేరారు.నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలం కొర్లపాడు టోల్‌ప్లాజా వద్ద మొత్తం 12 టోల్ బూతులు ఉండగా విజయవాడ వైపు టోల్‌ప్లాజా సిబ్బంది 8 టోల్ బూతులను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు.

కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగానాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నంటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నిడమనూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు కొండేటిశ్రీనుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందర ఆరు గ్యారెంటీలు వాగ్దానం చేసి వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిందన్నారు.కానీ సంవత్సరం గడిచిన ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ,200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీ ,500 గ్యాస్ సిలిండర్ ఇంకా పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. రైతుభరోసా, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు, నిరుద్యోగ భృతి, ఇలాంటి హామీలు ఇంకా కార్యాచరణకు నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.హామీలు అమలు చేయమంటే డబ్బుల్లో లేవని సాకులు చెబుతున్నారని.. హామీలు ఇచ్చేటప్పుడు కాంగ్రెస్ నాయకులకు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు.జనవరి 26 నుండి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అర్హులైన రైతులు అందరికీ ఇవ్వాలని కోరారు. కౌలురైతుల సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు.ఇప్పటికే ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు అర్హులందరికీ ఇవ్వాలని లబ్దిదారుల ఎంపిక గ్రామసభల్లోనే చేయాలని డిమాండ్ చేశారు.ఈ పథకాల అమలులో రాజకీయ జోక్యంతో అర్హులకు కాకుండా అనర్హులకు ఈ పథకాల అమలు చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని



హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, మండల నాయకులు కోమండ్ల గురువయ్య, బాలనారాయణ,ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల్లో మోరిగాడి యాదగిరి సేవలు స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా పోరాటాల్లో మొరిగాడి యాదగిరి సేవలు స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం భవనంలో సీపీఐ(ఎం) నాయకులు మోరిగాడి యాదగిరి 25వ వర్ధంతిని నాయకులు మొరిగాడి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.ఇక్బాల్‌తో కలిసి మాట్లాడారు. మోరిగాడి యాదగిరి తన తుది శ్వాస వరకు ఎర్రజెండాను మోస్తూ కార్మికులు, కర్షకులు పేదల కోసం నిరంతరం పరితపించేవారని కొనియాడారు. అమరుడై 25 సంవత్సరాలు గడిచినప్పటికీ, నేటికీ ఆయన జ్ఞాపకాలు ప్రజా ఉద్యమాల్లో సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు.రాజకీయాలు స్వార్థంతో భ్రష్టు పట్టిపోయిన పరిస్థితుల్లో తాను నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్మిన ప్రజల కోసం నిలబడి యాదగిరి, నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. పేద ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేసే నాయకులను ఈ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు.సీపీఐ(ఎం)కు యాదగిరి నాయకత్వంలో కూలిపోరాటాలు,భూ పోరాటాలు గీత కార్మికుల హక్కుల కోసం జరిగే అన్ని పోరాటాలలో భాగస్వామై ముందుండేవారన్నారు.కార్మికులు కర్షకులు పేదలు అణగారిన వర్గాల పక్షాన బలమైన పోరాటాలు నిర్మించడమే మొరిగాడి యాదగిరికి నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్, మోరిగాడి విజయ్, మోరిగాడిఅజయ్ ,ఘనగాని మల్లేష్, మోరిగాడిమహేష్ ,చెన్న రాజేష్ ,మొరిగాడి లక్ష్మణ్, దూసరి బిక్షపతి, చెక్క పరుశరాములు, ఎండి మతిన్,ఎండి అఖిల్, కటకం సుదర్శన్, మోరిగాడి పృథ్వీ దాసు, మొగిలిపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేత

- మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్

నవతెలంగాణ-మునుగోడు

అనునిత్యం గ్రామ ప్రజల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న మునుగోడు గ్రామపంచాయతీ,సీఐటీయూ కార్మికులకు ఆదివారం మునుగోడు మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు , రియల్ ఎస్టేట్ వ్యాపారవేత ముచ్చపోతుల శ్రీనివాస్ నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో వెట్టి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలు లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు.తెలంగాణ వస్తే జీతాలు పెరుగుతాయని జీవితాలు బాగుపడ తాయని.. ఎన్నో కలలు కన్న కార్మికులకు పదేండ్లుగా పాలించిన పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ పాలించే ప్రభుత్వాలు న్యాయమైన డిమాండ్లను పరిష్క రించకపోవడం బాధాకరమన్నారు. అనంతరం సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాల మాట్లాడుతూ



ఆకలితో అన్నమిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల కడుపులు నింపేందుకు నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్న ముచ్చపోతుల శ్రీనును అభినందించారు. శ్రీనును ఆదర్శంగా తీసుకొని మండల వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు పండగపూట పస్తులు ఉండకుండా దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు యసరాని శ్రీను, కాంగ్రెస్ మునుగోడు మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పి.చెన్నారెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు సురేష్, బీజేపీ జిల్లా నాయకులు నిరూడు రాజారాం, రేవెళ్లి మల్లేష్ పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు అడివప్ప అధ్యక్షతన వలిగొండ మండలం వర్కట్‌పల్లి గ్రామంలో వీరశైవ సమాజం సభ్యులు సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.సమావేశానికి వివిధ మండలాల నుండి గుజ్జుల భద్రప్ప, భువనగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల కోటేశ్వర్, మోటకొండూరు మండలఅధ్యక్షులు సంగీతం నాగభూషణం, సంగీతం చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు కార్యదర్శులు హాజరయ్యారు.వీరి సమక్షంలో వలిగొండ మండలం వీరశైవ సమాజం మండల కార్యవర్గం ఎంపికైంది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా టేకుఅశోక్,అధ్యక్షులుగా పొట్టి పెళ్లి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులుగా మూల ఆనందం, పొట్టిపెళ్లి వీరప్ప, పొట్టిపెళ్లిబుచ్చప్ప, ఉపేందర్,మండల ప్రధానకార్యదర్శి టేకుసోమశేఖర్ ఎన్నికయ్యారు.కార్యవర్గం సభ్యులందరూ మాట్లాడుతూ వీరశైవ సమాజం అభివృద్ధి కోసం మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి మా వంతు సహాయ సహకారాలు అందించి.. మేము జిల్లాలో గౌరవంగా మా మండలాన్ని నిలుపుతామని తెలియజేశారు.

డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు లక్ష్మీన రసింహారెడ్డిని, సన్మానించారు. అనంతరం కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ సినీ గీత రచయిత అభినయ శ్రీనివాస్ లక్ష్మీనరసింహారెడ్డి మీద రాసిన పాటను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా వైస్‌చైర్మెన్ దిడ్డి బాలాజీ,డివిజన్ చైర్మెన్ సద్ది వెంకటరెడ్డి, పురపాలిక అధ్యక్షురాలు గుర్రం కవిత, పుర ఉపాధ్యక్షుడు బి.వెంకటయ్య, పుర కమిషనర్ సి.శ్రీకాంత్, సింగిల్ విండోచైర్మెన్ పి. వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్.విమల, వైస్‌చైర్మెన్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్లు పి శ్రీనివాసరెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌కె.హమీద్‌పాషా, వీరారెడ్డి, ఎస్ఎన్.చారి, రెడ్‌క్రాస్ మోత్కూరు మండలం అధ్యక్షుడు సత్యనాథ్, ప్రతినిధులు అహమద్ ,సి అనిల్, ప్రసాద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జి రామచంద్రగౌడ్, పలు పార్టీల నాయకులు, పుర కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

ముగ్గులపోటీలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ 23వ వార్డు కాంగ్రెస్‌ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ లు మాట్లాడారు. పోటీలలో 86 మంది పాల్గొనగా మొదటి బహుమతి జాలిగం జాలిగం సౌమ్య ద్వితీయ బహుమతి సిరిపంగ చైత్ర,తృతీయ బహుమతి బర్రె భవ్యశ్రీకి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మెన్



కొల్లూరి రాజు, రిటైర్డ్ ఎంఈఓ బండారు రవివర్ధన్, బర్రె ప్రభాకర్, గోపిబాబు, కసరబోయినసాయి, మల్లేష్, నరేందర్, బుషపాక రవి, గొంగటి నర్సింగరావు, సుధాకర్, బర్రెస్వామి, బాబి, సాయి, బర్రె కోటేష్, ప్రవీణ్,రాము పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడోత్సవాల ప్రచార పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండల కేంద్రంలోని శివాజీ యూత్ కార్యాలయం వద్ద స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈనెల 13, 14, 15వ తేదీలలో శివాజీ యూత్



ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ క్రీడోత్సవాల ప్రచార పత్రికలను ఆదివారం అఖిలపక్ష నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ బహుమతుల దాత, డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, బొబ్బలి ఇంద్రారెడ్డి,రాచమల్ల సత్తయ్య, రంగ సత్యనారాయణ,వంగ శ్రీనివాస్,పంజాల కృష్ణమూర్తి, రంగ శ్రీను బుషిగంపల శివనారాయణ, తొండల అనిల్, శ్రీనివాసచారి,పోలెపాక ఉప్పలయ్య,నాతి రాము తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని, ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విభాగం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, వివేకానంద విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేశ్ మాట్లాడుతూ వివేకానంద అంటేనే యువతకు ఆదర్శమని, ఒక మోడల్ అని, అందరు యువకులు వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ పూలనాగయ్య, విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు బొమ్మకంటి బాలరాజు, ఎన్‌సీసీ కాడెట్లు మయూరి, అంకిత, నిఖిత, వైష్ణవి, రచన, శ్రీరామ్, వినయ్, భారత్, వెంకటేశ్వర్లు,మనోహర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.జాతీయ యువజన దినోత్సవము నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని,విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కమలాకర్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

ముగ్గుల పోటీలతో మహిళల సృజనాత్మకత వెలికితీత

- రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



మహిళలు అన్ని రంగాలలో ముందున్న తరుణంలో వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పన్నాలగూడెం, 9, 10 వార్డులలో ఐద్వా, రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత అంటూ ప్రగల్బాలు పలుకుతున్నాయే తప్ప వారి సంక్షేమం కోసం పనిచేయడం లేదన్నారు మహిళలపై రోజురోజుకు హత్యలు, లైంగికదాడులు పెరిగిపోతున్నా వారికి ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అనంతరం విజేతలకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, పట్టణ అధ్యక్షురాలు పన్నాల శశికళ, రైతుసంఘం మహిళా జిల్లా కార్యదర్శి గింజల లక్ష్మి, మాజీ ఎంపీపీ సుంకి మణెమ్మ, ప్రతినిధులు గురిజా స్వరూప, చందు పాల్గొన్నారు.

ఇదే నా ప్రజాపాలన...? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..?



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ గూండాలు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేస్తే వారిని వదిలిపెట్టి బీఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఖండించారు.ఆదివారం, యాదగిరిగుట్ట పట్టణం గొంగిడి నిలయం, దాడికి నిరసనగా శాంతియుతంగా ధర్నా చేస్తామని మేము పిలుపునిస్తే, ఎక్కడికి అక్కడ హౌస్ అరెస్టులు, అర్ధరాత్రి వెళ్లి నాయకులను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చారు.ఇది ప్రజా పాలన ప్రజా కంఠపాలన ఒకసారి ఆలోచన చేయాలన్నారు.దాడి చేయడం కాంగ్రెస్ వాళ్ల వంతే, మళ్లీ అరెస్టు చేయించడం వాళ్ళ వంతే ఇది ఒక సిగ్గుమాలిన చర్య... ఇదేనా ప్రజా పాలన...? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం....? అంటూ విమర్శించారు.ఎవరు లేని చోట వచ్చి దాడి చేయడం పిరికిపంద చర్యగా వర్ణించారు.మా నాయకుడే పిలుపునిస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు 60 లక్షల మంది ఉన్నారు.. ఒకసారి వాళ్లే తలుచుకుంటే లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా ఉంటుందో కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతల తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు జరిగే అవకాశం ఉంది..కాంగ్రెస్ నాయకుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.



శాంతినగర్‌లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ పట్టణంలోని శాంతినగర్‌లో శ్రీలక్ష్మీగణపతి అసోసియేషన్ అధ్యక్షులు మందడి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సంకాంత్రి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు.పోటీల్లో ప్రథమ బహుమతి, బి.పావని, ద్వితీయ బహుమతి ఎస్.జ్యోతి, తృతీయ బహుమతి బి.దివ్య గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, లావణ్య, శ్యామల, భిక్షం, నాగయ్య,హరికిషన్‌రావు, నర్సిరెడ్డి, నగేష్, సోమయ్యాచారి, యాదగిరిరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-తిరుమలగిరి

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాతబస్తీ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు తీరొక్క రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేసి ప్రజలను ఆకట్టుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ప్రథమ బహుమతి విజేత మేడబోయిన దేవిక, ద్వితీయ బహుమతి విజేత ఎంగోజు రజిత, తృతీయ బహుమతి విజేత గాదరబోయిన గీత లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి. నరేష్, గౌరవ అధ్యక్షులు ఏ.సోమరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్.సోమేశ్వర్, ఉపాధ్యక్షులు కే.శ్యామ్, కోశాధికారి వై.మహేందర్, సహాయ కార్యదర్శి బి.నాగరాజు, కార్యనిర్వాక సభ్యులు జి.విజయ్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గులు.. సంప్రదాయ ప్రతిబింబాలు

ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మెన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్

నవ తెలంగాణ-సూర్యాపేట

సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మెన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆయన సతీమణి న్యాయవాది వూర గాయత్రి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 33వ వార్డులో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం జరిగిన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వూర గాయత్రి, చల్లా శ్రుతి, హైమ, కౌన్సిలర్ నామా అరుణ లు వ్యవహరించారు. మహిళలు వేసిన ముగ్గులలో మొదటి బహుమతిగా 5వేల విలువైన పట్టుచీర, రెండవ బహుమతి 3వేల పట్టుచీర, తృతీయ బహుమతి 2వేల విలువ గల పట్టుచీరను డాక్టర్ రామ్మూర్తి గాయత్రి యాదవ్ కుమార్తె నేహ ఆధ్వర్యంలో బహూకరించారు. మిగిలిన విజేతలకు చల్లా శ్రుతి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, గుడిపూడి వెంకటేశ్వర రావు, గట్టు శ్రీనివాస్, ఎద్ల వీరమల్లు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మత్ అలీ, రెహ్మత్ అలీ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నో ఏళ్లుగా సేవకుడిగా పనిచేస్తున్నానని తనపై నమ్మకంతో పదవి ఇచ్చినా మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. శ్రమజీవులకు తాను చేసిన సేవకు ప్రతిఫలంగానే తనకు ఈ పదవి దక్కిందన్నారు. తనకు వచ్చిన ఈ పదవితో పేదలకు ఎంతవరకు వీలైతే అంతవరకు సేవ చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బషీర్ ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మత్ అలీ, రెహ్మత్ అలీ, మసీదు కమిటీ చైర్మన్ మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు షేక్ బాజాన్, ఉద్దండు, షేక్ అబ్బు, శివరామయ్య, నరసింహారావు, కత్తి సైదులు, బెబ్బులు, ఆరిఫ్, అల్తాఫ్,కాజా బాయ్, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ముక్తాపూర్ గ్రామానికి చెందిన ఈట్ట మోని బాలరాజ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై కింద పడడంతో రెండుకాళ్లు,నడుముకు గాయితం కావడం వల్ల ఆదివారం టీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ తడక రమేష్ బాలరాజును పరామర్శించారు.ఫౌండేషన్ ద్వారా రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ యువసేన అధ్యక్షులు వనందాస్ ప్రవీణ్,నాయకులు బండారు ప్రకాష్‌రెడ్డి, సన్న నర్సింహ, కొండమడుగు ఎల్లస్వామి, పిట్టమోని నరేందర్,నార్లకంటి ఎట్ట మోని మహేష్,సప్పిడి చంద్రశేఖర్‌రెడ్డి,బండారు శేఖర్‌రెడ్డి, ఎట్టమ్మని నరసింహ,సిద్ధగోని మహేష్, గోదాసు శ్రీశైలం, శ్రీరాం పాండు, గోలనకొండ శ్రీశైలం బండారు వినోద్‌రెడ్డి, ఎల్లయ్య, దయాకర్, ఎట్టమోని మహేష్,రామచంద్రన్ పాల్గొన్నారు.

క్రీడాపోటీలను ప్రారంభించిన ఎస్సై

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

క్రీడలు గ్రామాల్లోని ప్రజల మధ్య ఐకమత్యాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గట్టిగల్లు గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రతి యువకుల్లో ఏదో ఒక క్రీడా నైపుణ్యత కలిగి ఉంటుందని పండుగల సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే ఇలాంటి క్రీడలతో వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని ఆయన అన్నారు. పండుగల సందర్భంగా గ్రామాల్లో ఇల్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసుల సమాచారం ఇచ్చి దొంగతనాలతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో కీర్తిశేషులు సామ వీరారెడ్డి గాదే రోశయ్య, భూపతి భిక్కయ్య ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారం తో నిర్వహించేందుకు ముందుకొచ్చిన వారిని అభినందించారు. అలాగే.. మండల పరిధిలోని తుమ్మల పెన్ పహడ్ గ్రామంలో జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలను ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గోనె మురళి, కోశాధికారి కుమ్మరి కరుణాకర్, జెన్కో ఏ డీ ఇ చెవుల వీరభద్రయ్య గోనె సాగర్, చెవుల ఎల్లయ్య, గోనె శ్రీకాంత్, బొందల విక్రమ్, చెవుల జానీ, బొందల అనిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ-సూర్యాపేట

2003-04 సంవత్సరంలో పదో తరగతికి చెందిన విద్యార్థులు ఆదివారం స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. 20 ఏండ్ల తర్వాత కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరికొకరు బాగోగులు తెలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్ననాటి స్నేహితులతో గడపడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు విద్యార్థులు ఆనందం వెలుబుచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివ, తిరుమలేష్, సతీష్, శ్రవణ్, సింధు, సాహితి, శరత్, ప్రణీత్, సంధ్య పాల్గొన్నారు.

ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-చింతలపాలెం



మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో క్రీడలు నిర్వహించడం ద్వారా ప్రతిభ గల క్రీడాకారులుగా తయారు అవుతారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కందుల సుందరమౌళేశ్వర్ రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మోర్తాల సీతరెడ్డి, సీపీఐ(ఎం) గ్రామ శాఖ జంగాల పుల్లయ్య, సీపీఐ నాయకులు వీరబాబు, బాషా, జీయలుద్దీన్, సీపీఐ(ఎం) నాయకులు జానిమియా, దాసు బ్రహ్మం, వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరం.. క్రీడలతో స్నేహం



- లింగగిరిలో ఘనంగా సంక్రాంతి సంబురాలు
- 37 ఏండ్లుగా కొనసాగుతున్న క్రీడల సంప్రదాయం
- ప్రత్యేకంగా నిలుస్తున్న ముగ్గుల పోటీలు
- డీవైఎఫ్ఐ రగిల్చిన క్రీడాస్ఫూర్తి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

లింగగిరి గ్రామంలో ఒకప్పుడు పండుగ వచ్చిందంటే పేకాటలతో, కోడిపందేలతో గ్రామస్తులు మునిగిపోయేవారు. గ్రామ సమీప మామిడితోటల్లో తాగుడు, జూదంతో తన్నులాడుకునేవారు. యువత వ్యసనాలకు బానిసై దారితెన్ను లేకుండా ఉన్న పరిస్థితుల్లో 1987 సంవత్సరంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) వెలుగు కిరణమై దారిచూపింది. యువతను వ్యసనాల నుండి దూరం చేసి సన్మార్గంలో నడిపేందుకు సంక్రాంతి క్రీడల సంప్రదాయానికి బాటలు వేసింది. ఆ సంప్రదాయం గత 37 యేళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని నేడు ఎన్నో గ్రామాల్లో సంక్రాంతికి క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి...

ప్రారంభ రోజుల్లో ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు మాత్రం గ్రామ స్థాయి వరకు నిర్వహించేవారు. క్రమంగా వాలీబాల్, రింగ్‌బాల్, కోలాటం, తాడులాగుట, క్విజ్, చెస్, పాసింగ్‌బాల్, లక్కీసర్కిల్ ఇలా అనేక రకాల క్రీడలను పెంచుకుంటూ వెళుతూ నేడు ఆ పోటీలు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి క్రీడాకారులను ఆహ్వానించే స్థాయికి చేరింది. సంక్రాంతికి ఆ మూడు రోజులు గ్రామం మొత్తం వివిధ ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులతో కళకళ లాడుతుంటుంది.

క్రీడా స్ఫూర్తితో ఉద్యోగాలు

గ్రామంలోని యువత క్రీడా స్ఫూర్తితో ఎంతో మంది ఉద్యోగాలు సాధిస్తున్నారు. రోజూ క్రీడలు సాధన చేస్తూ పోలీసు ఉద్యోగాలు పొందిన వారు ఎంతో మంది యువకులు గ్రామంలో ఉన్నారు. వీరే కాక వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన యువత ఎంతో మంది ఉన్నారు. విద్యా, ఉద్యోగరంగంలో గ్రామయువకులు రాణిస్తున్న తీరు చూసి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆశ్చర్యపోతుంటారు. గ్రామంలో కవులు, రచయితలు, కళాకారులకు పెట్టింది పేరుగా నిలిచింది. మొత్తంగా ఈ గ్రామం సకలకళావైభవంగా విలసిల్లుతుందనడంలో అతిశయోక్తికాదు.

యువతను ప్రోత్సహించేలా కార్యక్రమాలు

గ్రామంలోని యువతను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన యువతను సంక్రాంతి సందర్భంగా సన్మానించడం ఈ గ్రామ సంప్రదాయం. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఎంతో కాంపిటేషన్‌ను ఎదర్కొని ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అనేది మామూలు విషయం కాదు. ఇలాంటి పోటీని తట్టుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులను ప్రోత్సహించడం, వారిని ఆదర్శంగా చూసి మరికొందరు ఉద్యోగాలు సాధించే దిశగా ప్రోత్సహించేందుకుగాను ఈ కార్యక్రమం ఎంతో తోడ్పడుతుంది.


మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలు

ఒకప్పుడు గ్రామంలో మహిళలు బహిరంగంగా బయటకు వచ్చిన క్రీడల్లో పాల్గొన్న సందర్భాలు చాలా తక్కువ. అలాంటి మహిళలు డివైఎఫ్ఐ కల్పించిన చైతన్యంతో ముగ్గుల పోటీలో పాల్గొనడమే కాకుండా మహిళా కబడ్డీ, తాడులాగుల, మ్యూజికల్ చైర్ వంటి క్రీడల్లో పాల్గొంటూ ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ముగ్గుల పోటీల్లో 150 మందికి పైగా పాల్గొనడం విశేషం. ఇక కోలాటం పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి మహిళా టీంలు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది..

ఉద్యోగుల ఆర్థిక సహకారం

సంక్రాంతికి మూడు రోజుల పాటు క్రీడల నిర్వహించడం అంటే ఆర్థికంగా ఎంతో ఖర్చుతో కూడుకున్నది. ఇన్నేళ్లుగా విజయవంతంగా కొనసాగిస్తున్నారంటే గ్రామస్తుల సహకాంతోపాటు గ్రామంలోని ఉద్యోగుల ఆర్థిక సహకారం కూడా ఎంతో ఉంది. దీనితో పాటు క్రీడలకు బహుమతులను కూడా గ్రామంలోని వివిధ రంగాలలో స్థిరపడిన ఉద్యోగులు, వ్యాపారులు అందజేయడం గమనార్హం.

గ్రామస్తుల సహకారం మరువలేనిది: ఎం.డి నిజామొద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు



గ్రామస్తులందరి సహకారంతోనే ఈ క్రీడలు విజయవంతం అవుతున్నాయి. పార్టీలకు అతీతంగా అందరూ ఈ క్రీడల్లో భాగస్వాములు కావడం ఎంతో సంతోషకరమైన విషయం. మండలంలోని వ్యాపారులు, విద్యావంతుల ఆర్థిక సహకారం మరువలేనిది. ఈ క్రీడల స్ఫూర్తితో గ్రామంలోని ఎంతో మంది యువత ఉద్యోగాల్లోనూ, స్వయం ఉపాధిలోనూ రాణిస్తున్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తా.

డివైఎఫ్ఐ రగిల్చిన స్ఫూర్తి: యలమశెట్టి వీరస్వామి, డివైఎఫ్ఐ నాయకులు



37 సంవత్సరాల క్రితం గ్రామంలో డివైఎఫ్ఐ నాటిన చిన్న విత్తనం నేడు మహావృక్షమై వెలుగొందుతోంది. యువతను, మహిళలను చైతన్య వంతం చేయడంలో డివైఎఫ్ఐ ముందుంది. కుల మతాలకు అతీతంగా గ్రామంలో అన్ని రాజకీయ పార్టీల వారు ఘనంగా నిర్వహించుకొనే పండుగగా సంక్రాంతి నిలుస్తుంది. గతంలో మిర్యాలగూడ ఎమ్మెల్యేలుగా పనిచేసిన జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు క్రీడల ముగింపు కార్యక్రమానికి హాజరై బహుమతులు అందజేశారు.

సోదర భావంతో పనిచేస్తాం: సయ్యద్ అబ్దుల్‌నబి, సంక్రాంతి క్రీడల వ్యవస్థాపకుడు



గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తొలుత ప్రారంభమైన ఈ క్రీడలను నాటి నుండి నేటి వరకూ గ్రామస్తులంతా సోదరభావంతో కలిసిమెలిసి నిర్వహించుకుంటున్నాం సుమారు 25 ఏళ్లపాటు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలోనే క్రీడలు నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన మార్పుల కారణంగా గ్రామంలోని వివిధ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కానీ ఏనాడూ ఈ క్రీడలు ఆపలేదు. క్రీడలు ఎవరు నిర్వహించినా అందరూ సోదరభావంతో కలిసి రావడం విశేషం.

ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మునుగోడు



ప్రజా సమస్యలు ఎక్కడున్నా ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించే ప్రశ్నించే గొంతు సీపీఐ(ఎం) అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం రాత్రి మండలకేంద్రంలోని పట్టణ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సౌకర్యాలు లేక మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.పట్టణంలో నేటికీ పలు వీధులలో సీసీరోడ్లు, మురికి కాలువలు సక్రమంగా లేక ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే నచ్చందంగా తయారైదని విమర్శించారు. ఇప్పటికైనా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజల కనీస సౌకర్యాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాగర్ల మల్లేష , మండల కమిటీ సభ్యులు మిర్యల భరత్, యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, పరమేష్, శ్రీశైలం, యాట రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణారెడ్డి తన స్థాయిని మరిచి సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబుకాదు

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తన స్థాయిని మరిచి సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని, కేసీఆర్ మెప్పుకోసం ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై జరిగిన దాడి విషయంపై ఎమ్మెల్యే విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు.కేసీఆర్ పట్ల భక్తి చాటుకోవడానికి కాంగ్రెస్ కార్యకర్తలని రెచ్చగొట్టారని, స్థాయిని మించి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రామక్రిష్టారెడ్డిని పక్కన కూర్చుని మాట్లాడించాడని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడాలని, పార్టీ కనుమరుగవుతున్న నేపథ్యంలో కావాలని జనంలోకి వెళ్లడానికి ఇదో కుట్ర పన్నారన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులను గుండాలు అంటున్నారని, ఎమ్మెల్యే ఓడిపోయాక కనుమరుగు అయ్యాడని,తాను అడ్డు పడకపోతే శేఖర్‌రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉండే వాడన్నారు.బీఆర్ఎస్ ఐదేండ్ల పాలనలో భువనగిరిలో నయీం ఆగడాలు జరిగాయని నయీంకు సంబంధించిన ఆస్తులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. నయీం అనుచరులు చాలామమంది బీఆర్ఎస్‌లో ఉన్నారని పైళ్ల శేఖర్‌రెడ్డి 100ఎకరాల వెంచర్ చేశాడన్నారు. అందులో అసైండ్ భూమి ఉందని,దీనిపై సర్వే చేయించాలన్నారు.భువనగిరిలో ఒక్క ఇంచు భూమి కూడా కబ్జాకు గురి కావొద్దని ఎక్కడైన కబ్జాలకు గురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్‌యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, పట్టణ అధ్యక్షులు కూరవెంకటేష్, బీస్కుంట్ల సత్యనారాయణ, లైక్‌అహ్మద్, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డగోలు వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కార్యకర్తలపై దౌర్జన్యం చేయటం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నట్లు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని బాలాజీ నగర్ దగ్గర రేణుక ఎల్లమ్మ గుడి వద్ద జరిగిన మండల టిఆర్ఎస్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్క పథకం పూర్తిగా నేటి వరకు అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్నారు వాగ్దానాలు అమలు చేయలేకపోవడమే గాక బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతూ కార్యాలయాల పై దౌర్జన్యంగా దాడి చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తామని చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లేపించుకొని అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని తప్పుడు కేసులు మానుకోవాలని తెలిపారు త్వరలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ పార్టీపై నూతన కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ముమ్మారంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, మండల ప్రధాన కార్యదర్శి అంబాల రాంబాబు, నాయకులు కస్తూరి నరసయ్య మాజీ జెడ్పీటీసీ బట్టు శివాజీ మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె జానీమియా, కుర్ర అచ్చయ్య, తాళ్లూరు శ్రీను, మొలుగూరి నాగరాజు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచుతాయి

నవతెలంగాణ-నల్లగొండ



డీవైఎఫ్ఐ, ఈతరం యూత్ నన్నూరి అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిప్పర్తిలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు యువత మద్యం మత్తుకి బానిసలు అవుతున్నారని తద్వారా వివక్ష కోల్పోతున్నారన్నారు.అలాంటి తరుణంలో వారికున్న చెడు అలవాట్లు నుండి దూరం కావడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అలాంటి క్రీడల ప్రారంభోత్సవానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ క్రీడాకారులు పోటీ తత్వాన్ని పెంచుకోవాలని గెలుపు ఓటమి సహజమన్నారు.అర్థం చేసుకున్న వాళ్లు జీవితంలో రాణించగలుగుతారన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందన్నారు. నేడు మన దేశంలో అత్యధిక శాతం యువకులు ఉన్నారని, వారు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు.తిప్పర్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసికోల్లాసాన్ని పెంచుతాయన్నారు.బాడీలో ఉన్న వేస్ట్ మొత్తం చెమట రూపాన వెళ్ళిపోతుందని కొలెస్ట్రాల్ తగ్గించడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నేడు ఎక్కువ మందిని గుండె సంబంధిత వ్యాధులు వెంటాడుతున్నాన్నారు.జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిప్పర్తి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కి వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులకు స్వాగతం పలుకుతూ అందరూ ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు యువతకు అనేక హామీలు ఇచ్చారు వాటిని నెరవేర్చడం ప్రభుత్వం విఫలమవుతుందన్నారు.ఒలంపిక్ క్రీడల్లో పథకాలు తెచ్చే విషయంలో దేశం చాలా వెనకంజలో ఉందన్నారు.క్రికెట్ ఒక్కటే కాదు అన్ని క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. యువత డ్రగ్స్ ,మద్యం, గంజాయికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన ఆటలు ఆడి వీటి ద్వారా స్నేహబంధం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బీమగాని గణేష్,డీవైఎఫ్ఐ తిప్పర్తి మండల కార్యదర్శి పోకల శశిధర్,నిర్వహణ కమిటీ సభ్యులు జి.ఏకలవ్య,ఎస్.లింగస్వామి, జె.నాగరాజు, ఎస్.రాజేశ్, కోటేశ్, నాగరాజు,నవీన్, మైనంసైదులు, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయి

నవతెలంగాణ-చండూరు

విద్యార్థులకు క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని, క్రీడల వల్ల విద్యార్థులలో స్నేహభావం పెరుగుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. స్థానిక గాంధీజీ హైస్కూల్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా ముగ్గులపోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత బేధాలు లేకుండా విద్యార్థులు స్నేహభావంతో మెలగాలన్నారు.ఇలాంటి క్రీడల పోటీలలో తరచూ పాల్గొనాలన్నారు.విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి డివైఎఫ్ఐ మంచి కృషి చేస్తుందని కొనియాడారు.అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కోడి శ్రీనివాసులును, డైరెక్టర్ సరికొండ వెంకన్నను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు పగిళ్లమధు, పగిళ్ల పరమేష్, మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, కట్టలింగస్వామి, మండల నాయకులు పగిళ్ల సాయి తేజ, గాంధీజీ హైస్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటిరాధిక, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

అడ్డగోలుగా ఆరోపణలు సరికాదు

- వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజా ధారణ పొందుతున్నాడని ఓర్వలేక అసత్యా ఆరోపణలు చేయడం సరి కాదని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీర్ల ఐలయ్య భూ అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నారని అవినీతి నిరూపించకపోతే యాదగిరిగుట్ట స్వామి వారి పాదాల వద్ద ముక్కు నేలకు రాయడానికి సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకు సవాల్ విసిరారు.అధికారం కోల్పోయి, మతిస్థిమితం సరిగా లేక అడ్డగోలుగా ఆరోపణలు చేయడం తగదని అన్నారు.కొలనుపాక ల్యాండ్ ఇష్యు తో బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు బీర్ల ఐలయ్య బినామీలు ఎవరో నిరూపించాలని అన్నారు. 150 డాక్యుమెంటులో తన అనుచరుల పేర్లు ఒకటి ఉన్న బీర ఐలయ్య తో రాజీనామా చేపిస్తామన్నారు.అవినీతిని నిరూపించకపోతే గొంగిడి సునీత రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని ప్రశ్నించారు.అసత్య ఆరోపణలు చేస్తే రాబోవు కాలంలో ఆలేరు నియోజకవర్గంలో తిరగనియ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు రామిడి శ్రవణ్,ప్రసాద్‌రెడ్డి, మండల నాయకులు బొబ్బిలి నర్సిరెడ్డి,కత్తిసాయి ప్రసాద్, రఘుయాదవ్, నాగరాజు, వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి, అశోక్,బాబు, స్వామి, గాసిరాం పాల్గొన్నారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలివ్వాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలివ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. ఆదివారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెం సుభాష్ నగర్ లక్ష్మీపురం గ్రామాల భూమిలేని వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సరం దాటిందని వెంటనే దీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భూమిలేని పేద ప్రజలు 10 లక్షల మందే ఉన్నారని ఆ లెక్కల ప్రకారం ఇంకా మిగిలిపోయిన ఉంటుంది కాబట్టి ఆ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం అమలు చేయాన్నారు. గోలి నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లచ్చిమల పెంటమ్మ పాపమ్మ ఆ మద్వి గోడ కుమారి నిమ్మల శీను బండ్ల సైదులు కొదమగుండ్ల సునీత గోవాడ స్వాతి చిలుక బంగారమ్మ గుణగంటి సైదమ్మ జటావత్ కుమారి లచ్చిమల్ల ప్రియాంక లచ్చిమల్ల సోమ అమీనా చైనా పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం ఆ సంఘం ఆధ్వర్యంలో గణేష్‌నగర్‌లో ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపేవరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు.మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలని బతుకు బాటను వేసుకొని రంగవల్లి నైపుణ్యమే కాకుండా రాజకీయ చైతన్యం పెంచుకోవాలఅన్నరు. నేటి ఆధునిక సమాజానికి అంది వచ్చిన అద్భుత సాంకేతిక సాధనం సోషల్ మీడియా యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ ఇలా ఒకటి రెండు కాదు లెక్కకు మించిన ప్లాట్ఫామ్స్ అందుబాటులోకి వచ్చాయన్నారు. ఫలితంగా ఇంటి విషయాల నుండి ప్రపంచరాజకీయాల వరకు అన్ని క్షణాల్లోనే మనకు అందుబాటులో ఉంటున్నాయన్నారు. ముగ్గుల పోటీ కార్యక్రమంలో ఒక సోదరి సోషల్‌మీడియా మంచికి ఉపయోగించాలని ముగ్గురూపకంలో తెలియజేసిందన్నారు.ఈ ముగ్గుల పోటీలో 20 మంది పాల్గొన్నారన్నారు.మొదటి బహుమతిగా సొల్లేటి సాయిశ్రీజ, ద్వితీయ బహుమతి యానక సంజన, గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్లఉమారాణి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మికసంఘం మహిళా కన్వీనర్ దండంపల్లి సరోజ, సీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న,7,8వ వార్డుల సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి మారగోని నగేష్, మౌనిక,ప్రియాంక, మహేశ్వరి, వెంకటమ్మ, రూప, అనూష, మమత, చైతన్య, సరళ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలి



- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం


నవతెలంగాణ-ఆలేరు టౌన్

గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ,ఎస్ఎఫ్ఐ,, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజుతో కలిసి వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం ,సోషలిజం లక్ష్యాలు కలిగి ఉండి, కేవలం పోరాటాలే కాకుండా విద్యార్థి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను,వారి నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ప్రతి సంవత్సరం క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఒలంపిక్స్ పథకాలలో మన దేశం పతకాలు సాధించలేక పోవడానికి కారణం దేశ యువతలో శక్తి లేక కాదని ప్రభుత్వాల ప్రోత్సాహం ,బాధ్యత లేక అని విమర్శించారు.గత 2024 లో పారిస్‌లో జరిగిన ఒలంపిక్స్ లో మన దేశం తరుపున ఒలింపిక్స్ లో ఒక్క బంగారు పతకం గెలవలేకపోయామని చెప్పారు. సిల్వర్ 1, బ్రోనజ్ 5 పతకాలతో పరిమితం అయ్యామని, మన కన్న రెండు సంవత్సరాల తర్వాత స్వాతంత్ర్యం పొందిన చైనా 40 బంగారు పతకాలతో మొత్తం 91 పతకాలతో ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిందని తెలియజేశారు. "అనేక మంది మట్టిలో మాణిక్యాలు గ్రామలాలలో , చిన్న చిన్న బస్తీలలో దాగి ఉన్నారని వారిని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వాలు చేయాలేని పనులను, ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆదివారం జరిగిన వాలీబాల్ క్రీడల్లో 10 టీంలు క్రీడలలో పాల్గొన్నాయి. వాలీబాల్ పోటీల్లో ఆలేరు పట్టణంలోని ద్వారకానగర్ కు చెందిన టీం మొదటి స్థానంలో నిలిచిందని, శారాజీపేటకు చెందిన టీం రెండో స్థానంలో నిలిచిందని నిర్వాహకులు తెలియజేశారు.వాలీబాల్ పోటీలు నిర్వహించడంలో పూల కమలాకర్ ఎంపైర్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భువనగిరి ,గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మాదాని నవీన్, వడ్డేమాన్ విప్లవ్,గాడిపల్లి ప్రశాంత్,మొరిగాడి మౌర్య ,మొరిగాడి పృథ్వీ, బేతి నాగరాజు ,రాకేష్, ఎండి అఖిల్,యాసారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెమోలు పోయినవి

యువత స్వామి వివేకానంద ఆశయాల సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



యువత స్వామి వివేకానంద ఆశయాల సాధనకు కృషి చేయాలని సూర్య హాస్పిటల్ యం.డి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఆయన అధ్వర్యంలో పలువురు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. నల్గొండలోని రివర్ నిమ్స్, సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగాల శ్రీనివాస్‌రెడ్డి,సంకు జానారెడ్డి, గణపురం శంకర్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పేర్ల లక్ష్మయ్య,గణపురం రవి,కొండల్ యాదవ్,నగేష్, కోటి తదితరులు పాల్గొన్నారు. ప్రమాద వశాత్తూ బిల్డింగ్ పై నుంచి పడి మృతి చెందిన మెండె సాగర్ మాదవీ దంపతుల కుమారుడి (12) మృతికి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబానికి రూ.5 వేలు సాయం అందజేశారు.

నవతెలంగాణ

యువతకు స్ఫూర్తి.. స్వామి వివేకానంద

- ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర

భారతదేశంలో అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులలో ఒకరైన స్వామి వివేకానంద అద్భుతమైన ఆలోచనాపరుడు, గొప్ప వక్త, దేశభక్తుడు. పాశ్చాత్య దేశాలకు హిందూ మతాన్ని పరిచయం చేసిన ఘనత ఆయనదే నని ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతకు శుభాకాంక్షలు తెలిపారు. చికాగోలో 1983లో, పార్లమెంటులో హిందూమతానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన.. గొప్ప ప్రభావవంతమైన వ్యక్తిగా ఎదిగారని,ఆయన స్వీకరించిన, పాటించిన విలువలు, సూత్రాలు, విశ్వాసాలు ఇప్పటికీ నేటి యువతను ప్రోత్సహిస్తూనే ఉంటాయని అన్నారు. జనవరి 12న జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని చరిత్ర, ప్రాముఖ్యతతో పాటు యువత వివేకానంద సూచించిన మార్గం లో నడచు కోవాలని అకాంక్షించారు.

క్రీడా దుస్తులు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రముఖ రైస్ మిల్లర్, చిల్లాపురం గ్రామ రామాలయ కమిటీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాతునూరి వెంకటేశ్వర్లు ఆదివారం క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేసి చేయూతనందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని, చిల్లాపురంకు చెందిన క్రీడాకారులకు అండగా ఉంటానన్నారు. యువత క్రీడల్లో, అన్ని రంగాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలలో రాణించాలని కోరారు. గ్రామస్తులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు మల్లికంటి అనూష రేణు బాబు, కంచనపల్లి రమణశ్రీనివాస్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జాజుల నాగయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లికంటి అంజయ్య, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, రాయవరపు రాంబాబు, మోత్కూరి సైదాచారి, అనుముల సతీష్, గ్రామస్తులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మోదాల చిన్న వెంకన్న, మాలోతు రవి, మల్లికంటి సైదయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే.బషీర్

నవతెలంగాణ-పెద్దవూర

మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే భషీర్ అన్నారు. ఆదివారం సీఐటీయూ సభ్యత్వ నమోదు క్యాంపెన్లో పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే రిలీజ్ చేయాలని, కనీస వేతనాల చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అంతే గాక డ్రస్సులు సబ్బులు నూనెలు బెల్లం ఇవ్వాలని కోరారు. కార్మికులు డ్రెస్ చేంజ్ చేసుకోవడం కోసం ఒక రూముని కేటాయించాలని డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, శివ, ఎస్ కే తాహెర్, ఎస్ కే జానీ, భాస్కర్, లక్ష్మణ్, గౌస్, జానీ, శ్రీకాంత్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్రప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ అన్నారు ఆదివారం పోచపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాముకుంట్ల బసవయ్య అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దానిలో భాగంగా మహాజననేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న 1000 గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్‌లో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో జిల్లా కేంద్రంలో జనవరి 27న మాదిగల డప్పు చప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డప్పును చంకన వేసుకొని రావాలని ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణమాదిగ,పాముకట్ల బసవయ్య, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పెద్దల శ్రీను, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనగాలకుమార్, కుక్కల కుమార్ భాస్కర్, ఎడ్ల లింగస్వామి, వెంకటేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మద్దిరాల

టీడీపీ సభ్యత్వ నమోదుకు మండలంలోని విశేష స్పందన లభిస్తోందని ఆపార్టీ జిల్లా నాయకులు దండేపల్లి నరేష్ అన్నారు. మండలంలోని కుక్కడం గ్రామంలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అభిమానులు నివురుగప్పిన నిప్పులా వున్నారని, సభ్యత్వ నమోదుకు యువత ముందుకు వస్తుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని అన్నారు. నాయకులు జలగం నరేష్, సి ఏచ్ శ్రీను,నంద కిషోర్ ఉదయం సతీష్, మనోజ్, లింగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మట్ట చెన్నయ్యగౌడ్‌కు ఇన్‌స్పైర్ రాయల్ ఎక్సలెన్సీ అవార్డు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ వారు మైసూర్‌లోని మాయాస్ కింగ్స్ కోర్ట్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో మైసూర్ రాజు యాదవీర్ కృష్ణ దత్త సామరాజ వడియార్ చేతుల మీదుగా శ్రీకృష్ణవేణి హైస్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మట్ట చెన్నయ్యగౌడ్ ఇన్‌స్పైర్ రాయల్ ఎక్సలెన్నీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనకెంతో స్ఫూర్తిదాయకమన్నారు.తన బాధ్యతల్ని ఇంకా పెంచిందని ఇకముందు కూడా బాధ్యతాయుతంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని తెలియజేశారు.

పల్లెల్లో అంతరిస్తున్న పతంగుల పండుగ

నవతెలంగాణ-మోటకొండూరు

కొత్త సంవత్సరం వచ్చిందంటే చాలు! పిల్లల్లో ఎంతో ఉల్లాసం, ఉత్సాహంతో పతంగులను ఎగరవేసుకుంటూ, వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయేది.నాటి సాంప్రదాయంలో ఒక పేపర్‌తో కొబ్బరిపుల్లలతో అతికించి తయారు చేసేవారు. గ్రామాల్లో దొరిగే సాధారణ దారంతో పతంగిని ఎగరేసుకుంటూ ఉంటుంటే అప్పుడే సంక్రాంతి మొదలయిందా అనే ఆలోచన ప్రజల్లో కలిగేది.ఈ వేడుక డిసెంబర్ నాటికే పూర్తి స్థాయిలో ముస్తాబై కొత్త సంవత్సరం కొత్త హంగులతో పతంగులను పిల్లలు గాలిలో ఎగరవేసేవారు.అవి గాల్లో పైకి ఎగురుతుంటే రెండు కళ్ళు చాలకపోయేది.పెద్దలు సైతం పతంగుల పండుగలో పాల్గొని ఎగరవేస్తూ ఆకాశంలో చంద్రుడిపై పోటీగా విహరిస్తుంటాయి.స్నేహితులు, బంధువులు,కుటుంబాలతో పాటుగా కలసి వేడుకలకు హాజరయ్యేవారు.ఇది ఊరంతా కలిసి నిర్వహించుకునేవారు.

నేటి సమాజంలో మార్పు..

ప్రస్తుతం పతంగుల పండుగ రోజు రోజుకూ అంతరించిపోతుంది కొత్తరకం దారాలతో చైనా మాంజా గ్లాస్‌పౌడర్ దీనికి మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. వీటి వల్ల ప్రాణాలకు ముప్పు కూడా వాటిల్లుతుంది .ఈ దారాలతో పతంగి మరో పతంగి పెనవేసుకున్నప్పుడు దారంతో తెగిపడిన గాలిపటంగుండా వెళ్లినదారం బైక్‌పై వెళ్ళే బాటసారుల మెడకు తగిలి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కానీ పతంగుల పండుగ పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయం, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.గాలిపటాలు ఎగరవేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని నేటి తరానికి అర్థం కాకపోవడం ఎంతసేపు టీవీలు, సెల్‌ఫోన్ వీడియో గేమ్స్ ఆడుతూ మానసికంగా, శారీరకంగా అనారోగ్యాలకు గురౌతున్నారంటే ఇలాంటి అనుభూతులు ఆనందదాయకమైన ఉల్లాసం లేకపోవడమే.పూర్వ సాంప్రదాయాన్ని తలపించేలా చైనా దారాలను గ్రామాల్లో నిషేధించి పతంగులను ఎగరవేయాలని పలువురు కోరుతున్నారు

నా చిన్న తనంలో పతంగులు అంటే ఒక పండుగ వాతావరణంలా ఉండేది: యాస ఉపేందర్‌రెడ్డి

మా గ్రామం ఛామాపూర్ నా చిన్నతనంలో పతంగులు అంటే మేము ఎంతో సంతోషంతో ఎగరేస్తూ గాల్లో అవి ఎగురుతుంటే ఎంతో ఆనందపడేవాళ్ళం. ప్రస్తుతం టీవీ, వీడియోగేమ్స్ వల్ల అలాంటి అనుభూతులు ఆనందాలు కరువయ్యాయి.మన సాంప్రదాయాన్ని సంస్కృతిని కాపాడుకోవడానికి నేటితరం దృష్టి సారించాలని కోరుతున్నా.

ఘనంగా వివేకానంద జయంతి

నవ తెలంగాణ-క్లాక్‌టవర్

స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం సందర్భంగా నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హైదరాబాదు రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి.. పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద బోధనలు నేటిసమాజానికి ముఖ్యంగా యువత కు అనుసరణీయమని నేటి యువత వారి మార్గాన్ని అనుసరించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల లయమాజీ అధ్యక్షులు రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల యాదగిరి,మెరుగు గోపి,బొజ్జ వెంకన్న,దొడ్డి రమేష్,వార్డు ఇన్‌చార్జి శ్యామ్‌సుందర్; గంజి రాజేందర్ వీరమళ్ళ భాస్కర్,సిరిగిరి సురేష్‌రెడ్డి, పిన్నపురెడ్డి సైదిరెడ్డి, మామిడి సత్తయ్య, రామకృష్ణారెడ్డి, శ్రీపాద కృష్ణమాచారి, చింతపల్లి రాజిరెడ్డి, వడ్డే దేవేందర్‌రెడ్డి,అలంపూరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ :

స్వామి వివేకానంద 163వ జయంతిని నకిరేకల్ మెయిన్ సెంటర్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుడిగే సైదులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, జిల్లా నాయకులు యానాల శ్రీనివాసరెడ్డి, జిల్లా డాకయ్య, పుట్ట వెంకన్న , తాటికొండ రామ్మూర్తి , గర్రె మురళీమోహన్, కొల్లు శివ శంకర్, ఉప్పల నాగరాజు, సామ విక్రంరెడ్డి, వేముల విజయ్, దేవేందర్, శంకర్ పుట్ట సైదులు పాల్గొన్నారు.

యువజన సంఘం మండల కన్వీనర్‌గా బట్ట సైదులు

నవతెలంగాణ శాలిగౌరారం

మండలంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులుగా మండలకేంద్రానికి చెందిన బట్ట సైదులును ఎంపిక చేసినట్టు ఆ సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,తుంగతుర్తి డివిజన్ మాజీ అధ్యక్షులు చలకాని మల్లయ్య తెలిపారు.ఎంపిక అనంతరం సైదులు మాట్లాడుతూ తనను ఎన్నిక చేసిన నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని యువతను ఏకం చేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలపై, ఉద్యమల వైపు మళ్లీస్తూ ఈ మండల ప్రజాతంత్రఉద్యమాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.

మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: ఎస్కే.బషీర్

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో ఆదివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే.బషీర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే రిలీజ్ చేయాలని, కనీస వేతనాల చట్టం అమలు చేయాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, డ్రస్సులు సబ్బులు, నూనెలు, బెల్లం ఇవ్వాలని, కార్మికులు డ్రెస్ చేంజ్ చేసుకోవడం కోసం ఒక రూముని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున, శివ, ఎస్కే తాహెర్, ఎస్కే జానీ, భాస్కర్, లక్ష్మణ్, గౌస్, జానీ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఐక్యతాభావం పెంపొందింపు

నవతెలంగాణ-చిట్యాల

క్రీడలు విద్యార్థులు, యువతలో ఐక్యతాభావాన్ని పెంచుతాయని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో జరిపే క్రీడోత్సవాల జెండాను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల ప్రతిభను క్రీడలు వెలికితీస్తాయన్నారు.పోటీలను ఐద్వారాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ ప్రారంభించారు.డీవైఎఫ్ఐ జెండాను సంఘం అధ్యక్షులు కూరాకుల బాలరాజు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, అరూరి శ్రీను, నెలికంటి నర్సింహా,డీవైఎఫ్ఐ నాయకులు పంది నరేష్, నాతికిరణ్, దేశబోయిననరసింహ, అరూరిపవన్, గోలి సాయికిరణ్, మాజీ ఎంపీటీసీ దేశబోయిన సరస్వతి,దేశబోయిన స్వరూప, నాతి నీరజ, ఎస్ఎఫ్ఐ నాయకులు అరూరి ప్రణీత్, మెరుగుమల్ల శ్రీశాంత్, గోలి బన్నీ, అరూరి శివ, గుర్రం హరిచంద్రప్రసాద్,వివిధ ప్రజాసంఘాలనాయకులు శంభయ్య, వెంకట్రామయ్య ,మోహన్‌రెడ్డి, లింగస్వామి,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు గడువు పెంచాలి

నవతెలంగాణ-నకిరేకల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సెకండ్ ఇయర్ ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు డిసెంబర్ 31 గడుముసినందున మరో మూడు రోజులు గడువు పొడిగింపు చేసి డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గంట చక్రపాణిని విద్యార్థులు కోరారు. ఆదివారం నకిరేకల్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు.గతంలో ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు ఆన్లైన్ సెంటర్ల వద్ద వెబ్ సైట్లు ఓపెన్ కాక మోరాయించడం, ఆ నెలలో తుఫాను వర్షాల వల్ల దుకాణాలు బంద్ వల్ల ఫీజులు చెల్లించలేకపోయామన్నారు. ఫీజు చెల్లించకపోవడం వల్ల డిగ్రీ రెండవ సంవత్సరం చదివేందుకు అనర్హులమవుతామని, దీంతో తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు చెల్లించేందుకు గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ షిర్డి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ ఐశ్వర్య సాయి మందిర ప్రాంగణంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ముగ్గులపోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ సుశ్రుత, డాక్టర్ సుష్మా రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, అంబజా ముగ్గులను పరిశీలించారు. ప్రథమ పెండెం ధనుష, ద్వితీయ పి.సరిత, తృతీయ సిరిపురం లక్ష్మి కళ, చతుర్ద జానకి, పంచమ మూడుదుడ్ల రాధలకు బహుమతులను ప్రకటించి ఎస్ఎల్ఎన్ వస్త్రాలయం గట్టు శ్యామ్‌సుందర్, దేవగాంధారి షాపింగ్‌మాల్ శోభరాణి సహకారంతో అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ట్రస్ట్ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ,పోతులరాములు, జోర్రీగల శ్రీనివాస్, బండారు వేణుగోపాల్,పిల్లల మర్రి సునీత శ్రీనివాస్, దుర్గి మురళీధర్ శర్మ, పాపాని చంద్రయ్య, కోట రామచొక్కం, మీలా సోమన్న పాల్గొన్నారు.

స్వామి వివేకానంద 162వ జయంతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో రాఘవేంద్ర కాలనీ హైదరాబాదురోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ,జిల్లా కోశాధికారి జెర్రిపోతుల రమేష్‌గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్నగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వల్లకీర్తి శ్రీనివాస్, బీసీ యువజనసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్‌యాదవ్, బీసీ యువజనసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంకరబోయినశివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక మున్సిపల్ కేంద్రంలో ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, యువమోర్చా జిల్లా నాయకులు సోమశంకర్, జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, సామవెంకట్‌రెడ్డి, వేములపవన్, బూత్ అధ్యక్షులు తోకలరవీందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-మర్రిగూడ

యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంపై శనివారం కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి హేయమైన చర్యని నామపురం మాజీ ఎంపిటిసి ఊరు పక్క సహిత నగేష్ అన్నారు.ఆదివారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కు రాజ్యాంగం ప్రతి ఒక్కరికి కల్పించిందని,ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అడగడం తప్పు అని ఆయన పేర్కొన్నారు. నిర్బంధాలు, పోరాటాలు బీఆర్ఎస్‌కి కొత్తేమి కాదని, బీఆర్ఎస్ అను నిత్యం ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేసేంతవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు. దాడికి కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, దాడులు మరల పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

కనుమరుగు అవుతున్న కమ్మని గుర్తులు

నవతెలంగాణ-కేతెపల్లి

కనుమరుగవుతున్న కమ్మని గురుతులు, ప్రకృతి సంపదను కాపాడే వారే లేరని కేతపల్లి మండలం ఐపియం నాయకులు చెపుకుని నాగయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రకృతి నిర్మించుకున్న పచ్చని ఆకులు మందపు జడలుగా మర్రి ఊడలు కలిగిన కమ్మని కనువిందు కంటికి ఇపుగా వంద ఏండ్లపైన అనేక మంది పకృతి ప్రేమికులను ఆకట్టుకున్న మా ఊరి ఊడల మర్రి చెట్టు నేడు ఇద్దరి వ్యక్తుల తగాదాల మధ్యన నలిగి కక్షధారుల గొడ్డలి వేటుతో చంపి వేయబడుతున్న ఆ మర్రి చెట్టును చూస్తుంటే పకృతి ప్రేమికుల గుండె జాలువారి కన్నీటి పర్యంతం అవుతున్నారన్నారు. పాలకులు మాత్రం పకృతి అందాలను నాశనం చేస్తున్న వారి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కరుణ చూపుతున్నారన్నారు.వివరాల్లోకెళ్తే.. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం బండపాలెం గ్రామం ఈ గ్రామం ఒక చరిత్ర కలిగిన ప్రాంతం ఇక్కడ మరో భద్రాచలంగా చుట్టూ ఇరవై గ్రామాలకు పేరుగాంచిన ప్రాంతం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు ఒక కొండపై వెలిసి ఆలయం నిర్మించుకొని ప్రతి సంవత్సరం కల్యాణ మండపంలో కళ్యాణోత్సవాలు జరుగుతున్నాయి. ఇక్కడ ఎటుచూసినా పకృతి కాంతులు విరజిమ్మే తీపి గురుతులు ఎన్నెన్నో ఉన్నాయి.అందులో కొన్ని మర్రిచెట్టు అలాంటి చెట్టు నేడు ఇద్దరి వ్యక్తుల మధ్యన జరుగుతున్న భూమి తగాదా పేరుతో అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూమిలో వంద సంవత్సరాలపైగా ఉన్న మర్రి చెట్టును నరికి వేశారు. ఎందుకు ఇంత చరిత్ర కలిగిన కమ్మని కనువిందు చేసే ప్రకృతి అందాలు ఆరబోసిన చెట్టును నరికివేశారని కమ్యూనిస్టులు ప్రశ్నిస్తే కోతులు ఎక్కువగా ఉంటున్నాయని గ్రామస్తులకు మాయమాటలు చెప్పి పకృతి అందాలను అరిస్తున్న వారిపై సంబధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా నోముల చిరంజీవి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు నోముల చిరంజీవిని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఆదివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నోముల చిరంజీవి నామీద నమ్మకంతో నన్ను మండల అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకరన్న, సీనియర్ నాయకులు ఊర్లపల్లి మల్లయ్య, నల్ల స్వామి, పాపన్న, నకిరేకంటి రవి, మేడి స్వామి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో పనిచేస్తూ వర్గీకరణ విజయవంతం ఉద్యమిస్తానన్నారు.

వీరశైవ లింగాయత్ -లింగ బలిజ సంఘం మండల అధ్యక్షులుగా రామ్‌శివ

నవతెలంగాణ-రామన్నపేట

వీరశైవ లింగాయత్ -లింగ బలిజ సంఘం రామన్నపేట మండల నూతన అధ్యక్షునిగా మండలంలోని నిర్నెముల గ్రామానికి చెందిన రామ్ శివ కుమార్ ను ఆదివారం మండల కేంద్రంలోని వల్లే ప్రతాప్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జిల్లా అధ్యక్షులు జిలుగు ఆడివప్ప పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆళ్ల సంతోష్ కుమార్, అమీర్ శెట్టి భద్రప్ప, ఉపాధ్యక్షులుగా మోకాళ్ళ వీరప్ప, గోధుమల సంగప్ప, ప్రధాన కార్యదర్శిగా ఏనూతుల రమేష్, సహాయ కార్యదర్శులుగా ఆళ్ల బాలకృష్ణ, పల్లం మనోజ్ కుమార్, గోధుమల చంద్రప్ప, తెగిలి తిప్ప భాస్కర్, కోశాధికారిగా బాకూరి మల్లికార్జున్, రామ్ కాశీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి చెన్నప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకాళ్ళ శివకుమార్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- వాహన రాకపోకలను పరిశీలించిన మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ



నవతెలంగాణ-కోదాడ టౌన్

హైదరాబాదు నుండి ఆంధ్ర ప్రాంతానికి వెళ్లే వాహనదారులు పోలీసులకు సహకరించాలని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ సూచించారు. జాతీయ రహదారిపై సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సొంత గ్రామానికి వెళుతున్న వాహనాలతో రద్దీగా మారింది. ఆదివారం కోదాడ పట్టణంలోని కొమరబండ జంక్షన్, రామాపురం ఎక్స్ రోడ్డవద్ద ఐజి వాహన రాకపోకలలో తనిఖీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్ ప్లాజాల వాహనాల రద్దీ భారీగా కొనసాగుతున్నది. వాహనాల రద్దీని నియంత్రించడానికి టోల్ ప్లాజా సిబ్బంది, పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా నియంత్రణ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలిపారు. పంతంగి టోల్ ప్లాజా లో వాహనాల రద్దీ దృశ్య 10 టోల్ బూతులను విజయవాడ వైపు తెరిచినట్లుగా ఆయన పేర్కొన్నారు. మామూలు రోజులలో 35,000 నుండి 45000 వాహనాలు వెళ్లాయని సంక్రాంతి పండుగ సందర్భంగా మాత్రం నిన్న ఒక్కరోజే యాభై ఐదు వేల వాహనాలు వెళ్లినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని దానికి తగ్గట్టుగానే ఇక్కడ వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. నాలుగు సెకండ్లలో ఒక వాహనం చొప్పున టోల్ ప్లాజా నుండి వెళ్తుంది, నిమిషానికి 330 వాహనాలు విజయవాడ వైపు వెళ్తున్నాయని, వాహనదారులు అతివేగంతో నడపవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, చింతపాలెం ఎస్సై అంతిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన గీత కార్మికుడు గుండాల రమేష్ ఇటీవల తాడిచెట్టుపై నుంచి కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని ఆదివారం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి బాధితున్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి, భిక్షపతి,విష్ణుచారి, సురేందర్, సత్యరాములు,శేఖర్‌రెడ్డి,మచ్చెందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో స్థానిక పబ్లిక్ స్కూల్లో ఆవరణలో ఆదివారం 2003- 2004 పదవ తరగతి పూ ర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీ య సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థు లు తమ యోగ క్షేమాలను ఒకరి కొకరు అడిగి తెలుసుకున్నారు. 20 సంవత్సరాల తరువాత వేది కగా కలుసుకోవడం ఆనందంగా వుందని అభిప్రాయ పడ్డారు. చి న్ననాటి విద్యాభ్యాసం తీపి గుర్తు లు నెమరు వేసుకొన్నారు. అనం తరం పలువురు ఉపాధ్యాయుల ను విద్యార్థులు శాలువాలు మె మొంటోలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేపట్టిన ఈ కార్య క్ర మంలో ఉపాధ్యాయులు వెంక టేశ్వర్లు,సుభాష్ చంద్రబోస్, గోపా లరావు,సత్యనారాయణ, సంజీవ రెడ్డి,విద్యార్థులు రాజుల బసవ య్య,అలుగుబెల్లి అన్వేష్ రెడ్డి, పుల్లయ్య,రఘు, కుమార్, రాకేష్, సుమన్,సుధీర్, ఉపేంద్ర చారి, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సామేల్

నవతెలంగాణ-నూతనకల్

నియోజక ప్రజలకు భోగి ,మకర సంక్రాంతి శుభాకాంక్షలు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు పాత ఆలోచనలను, పాత కష్టా, నష్టాలను భోగి మంటలలో వేసి మర్చిపోయి సంక్రాంతి నుండి ప్రజలు నూతన ఆలోచనలతో కుటుంబ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని కోరారు.

గ్రామీణ క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మెన్ వంగవీటి రామారావు

నవతెలంగాణ-కోదాడ టౌన్

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ మరియు ముగ్గుల పోటీ లను నిర్వహించారు, ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పాల్గొని క్రీడలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలలో రాణించి గ్రామ పేరును జిల్లా ,రాష్ట్ర స్థాయిలలో నిలిపి పుట్టిన ఊరికి ఖ్యాతిని తేవాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు,తమలపాకుల లక్ష్మీనారాయణ, కొమరబండ మత్స్యశాఖ డైరెక్టర్లు బత్తుల కిట్టు యాదవ్, వేముల వీరబాబు, కొర్ర పిడతల వీరబాబు, చట్టం మురళి, కర్లపూడి బాలకృష్ణ, మంద నాగేంద్రబాబు, సంపేట నరేష్ గౌడ్, షేక్ నస్రత్, దేవపంగు ధన మూర్తి, ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజర్స్ చట్టు భాను, నెమ్మాది సిద్ధు, గోపి చారి, దాసరి అఖిల్, పలువురు యువకులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానందుడు జయంతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్నంలోని వివేకానందుడి విగ్రహం వద్ద వివేకానంద్రుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వివేకానందుడు జీవితం యువతకు ఆదర్శమన్నారు దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు ప్రపంచ దేశాలలోనే గొప్ప మేధావిగా తాత్విక వేత్తగా పేరుందిన వివేకానందుడు యువతలో జీవనత్వాలను పెంపొందించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ కస్తాల శ్రావణ్ కుమార్ కోలపూడి యోహాన్ ముల్కలపల్లి రాంబాబు ప్రియదర్శిని జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పస్య శ్రీనివాసరెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు మాజీ అధ్యక్షుడు కె రామ్మోహన్ రావు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణంలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఏర్పాటుచేసి క్రీడల అభివృద్ధికి పాలడుగు ఖ్యాతి చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. పట్టణంలోని తేజా టాలెంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. యువతకు విద్యతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రెండు రోజులపాటు కోదాడలో పోటీలను నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రెండవ రోజు 12 జిల్లాల నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొనగా టాప్ చాంపియన్ షిప్ యూత్ జూనియర్,సీనియర్ విభాగం మెన్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వారు విజేతలుగా నిలిచారు. ఉమెన్ విభాగంలో సూర్యాపేట జిల్లా విజేతలుగా నిలిచారు. వీరితోపాటు ఉత్తమ వెయిట్ లిఫ్టర్ యూత్ ఉమెన్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఏ తోని శ్రీ జూనియర్ సీనియర్ విభాగంలో సిహెచ్ అనూష మేడ్చల్ మల్కాజ్ గిరి, మెన్ బెస్ట్ వెయిట్ లిఫ్టర్ యూత్ లో ఖమ్మం కు చెందిన కె అభిరామ్ జూనియర్ సీనియర్ లో కె మోహన్ లు బెస్ట్ వెయిట్ లిఫ్టర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలను కోదాడ ప్రాంతానికి పరిచయం చేసిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతిని పలువురు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకట్రావు, ఎస్ ఆర్ కె మూర్తి, దేవ బత్తిని నాగార్జున, కోటిరెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు,ఆకుల శ్రీనివాస్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకిరామయ్య, హనుమంత రాజు, శివ,కృష్ణమూర్తి, శ్రీనివాస్, గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన గూండాలను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-రాజపేట

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని, ఇది ప్రజాస్వామ్యంలో మంచి పరిణామం కాదన్నారు.సంవత్సరం నుండి తెలంగాణలో అరాచక అక్రమాలకు చిరునామాగా మారిందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కాకల్లఉపేందర్, నాగిర్తిగోపాల్‌రెడ్డి, గుంటి మధుసూదన్‌రెడ్డి, చింతలపూరి వెంకట్రామిరెడ్డి, గుంటి కృష్ణ, వీరేశం ధర్మారెడ్డి, బిళ్ళకుదురు రాజు, సత్తిరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

జై భీమ్ యూత్ ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన భూపతి బాల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి ప్రవీణ్, భూపతికిషన్, నాగులు, భానుచందర్, శ్రీకాంత్, రాజు, మహేందర్, అశోక్, సోములు, పరమేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తాం

రాజపేట : తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రేగు బాలనరసయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.టీడీపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. జనాదరణ పార్టీకి జనం జేజేలు పలుకుతున్నారన్నారు.అనంతరం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నీర్నెముల గ్రామ యాదవ సంఘం నూతనంగా ఎన్నికైన పాలకవర్గంఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం గ్రామ శివాలయ ఆవరణలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పూజారి బెతోజు సత్యనారాయణ శాస్త్రి, శశిధర్ సంఘం అధ్యక్షుడు ఆవుల క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు, కార్యదర్శి చల్ల పద్మ ఆనంద్, డైరెక్టర్ లు ఆవుల శ్రీధర్, కడారి స్వామి, యాదవ నాయకులు ఆవుల ఎల్లయ్య, బొల్లం నరసింహ, ఆవుల నరసింహ, చల్ల సత్యప్రకాష్, ఆవుల సత్యనారాయణ, లింగయ్య, పర్వతాలు పాల్గొన్నారు.

ఐదురోజులపాటు వాసవి మాలధారణ కార్యక్రమం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో వాసవి మాలధారణ కార్యక్రమం ఐదురోజులపాటు నిర్వహించనున్నామని సీనియర్ వాసవి క్లబ్ నాయకులు కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. వాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం జనవరి 31 వ తేది సందర్భంగా పట్టణంలో అత్యంత వైభవంగా 102 మందితో వాసవి మాత మాలధారణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 27 వ తేది నుండి ఐదు రోజుల పాటు జరిగే మాలధారణ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొనాలని కోరారు.


వివేకానందుని ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని వివేకానంద యువకేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండ లకేంద్రంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువకులు మద్యం, జూదానికి బానిసలుగా మారుతున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మెన్ రాపర్తి సురేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,దోనూరు వీరారెడ్డి,వాయిలపెల్లి మాజీ సర్పంచ్ బచ్చనగోని దేవేందర్‌యాదవ్,సర్వేల్ మాజీ సర్పంచ్, భాస్కర్ నరసింహా గౌడ్,బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మందుగుల్ల బాలకృష్ణ, మాజీ సర్పంచ్, కొండ్రెడ్డి నర్సింహ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పాశం కృష్ణయాదవ్, తెలంగాణ భిక్షం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పట్టణకేంద్రంలోని వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గునిగంటి మల్లేష్‌గౌడ్,ప్రధానకార్యదర్శి గోశికకార్తీక్, ఉపాధ్యక్షుడు కిష్టోజు బ్రహ్మచారి,సహ కార్యదర్శి చెడదుడుపు జానకి రాములు,కోశాధికారి రేగొండ శ్రీశైలం,సభ్యులు భోగ రఘు,అంకం యాదగిరి,వంగూరి అంజయ్య,గాండ్ల సత్యం, ఎర్రగుంట్ల చంద్రం,కిష్టోజు ప్రభాకర్ చారి,కాశీ వీరేశం జోగు బుచ్చిబాబు, అన్నం కిష్టయ్య, ఎలగందుల శ్రీను, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందజయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బండ మధుకర్‌రెడ్డి,నకిరేకల్



ఆలేరులో..

నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరికంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివ కుమార్, బట్టే రమేష్, లింగస్వామి, నోముల శ్రీను, సంజీవ, భాస్కర్, గణేష్, ప్రవీణ్, శివరంజని, మధు, సుధాకర్, మల్లేష్, బాతుక నరేష్, శానకొండ మల్లికార్జున చారి, మోహన్, అజయ్, రమేష్, మహేష్, ఉపేంద్రాచారి, సంతోష్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కక్కిరేణి గ్రామంలో... స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను మండలంలోని కక్కిరేణి గ్రామంలోని ఎర్రగడ్డ సెంటర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సామజిక కార్యకర్త వేముల సైదులు కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి నరేష్, యాదయ్య, కన్నబోయిన మల్లేష్, బుర్ర నరేందర్, నరసింహ, కోటమహేష్, తేడ్ల అనిల్, పర్వతాలు, శివరాం అక్షిత, తనుష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: స్వామి వివేకానందుడు ఆదర్శప్రాయుడని బీజేపీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అన్నారు.చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం అశోక్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్,గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, రమణగోని శంకర్,పాలకుర్ల జంగయ్యగౌడ్, దాసోజు భిక్షమాచారి, చినుకని మల్లేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ రమణగోని దీపిక,మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పనఐలయ్య యాదవ్,శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం: మండలకేంద్రంలో నేతాజీ యువజన మండలి, బీజేపీ మండలకమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యాసలక్ష్మారెడ్డి, జన్నాయికోడే నగేష్, యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళి కృష్ణ, బీజేపీ రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, నాయకులు బండారు సత్యనారాయణ, దయ్యాల స్వామి పాల్గొన్నారు.


ఆలేరుటౌన్: యువత వివేకానందుని బాటలో నడవాలని విద్యావేత్త, ఎస్ఆర్ కెవి ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద కూడలిలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు చిరిగె శ్రీనివాస్, కటకం నాందేవ్, గంగేశ్, సృజన్, కామటికారి కృష్ణ, నరేందర్, అనిల్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

భువనగిరిలో ఖండన, నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా బీఆర్ఎస్ మండల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరే భిక్షపతి, మండల నాయకులు కాల్తే మల్లేష్, పంజాలవెంకటేష్, సోలిపురంఅరుణ, కొల సత్తయ్య, మల్లెల పర్వతాలు, యువజన నాయకులు ప్రతి కంఠం శాంతన్ రాజు, విద్యార్థి నాయకులు దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, చుంచు నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్, నాయకులు నాతి రాజు, గట్టు శంకర్, నాతి స్వామి, మజ్జిగ రాంబాబు, బూడిద స్వామి,గడ్డం సతీష్,ఎండి అహ్మద్,కొమ్మరాజుల శ్రీను,లోడి మధు పాల్గొన్నారు.అదేవిధంగా బోడుప్పల్‌లోని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ నివాసంలో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులను అణిచివేయాలని చూస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారుకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

రామన్నపేట: ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన వచ్చేసిందంటూ జోరుగా ప్రచారం నిర్వహించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ప్రతిపక్ష బీఆర్ఎస్‌నాయకులను అక్రమ అరెస్టులు చేయడం ఏమిటి అని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ప్రశ్నించారు. ఆదివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించడానికి వెళ్తున్న రాజ్యసభ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులను మండల కేంద్రంలో అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి.అమేర్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశం, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్, నాయకులు ఆవులనరేందర్, మోటే నరేష్, నల్లసైదులు, రేముడాల వెంకన్న, కొండగడపచింటూ, మెడబోయిన నరేష్ తదితరులు ఉన్నారు.



రామన్నపేటలో..

తుర్కపల్లి : ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. యాదాద్రి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, మాజీ సర్పంచులు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, నాయకులు భూక్యా రవీందర్‌నాయక్, మేకల బాలకృష్ణ, భాస్కర్ నాయక్ ఉన్నారు.

ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, మాజీ సర్పంచులు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, మేకల బాలకృష్ణ, భాస్కర్‌నాయక్, తదితరులు ఉన్నారు

చౌటుప్పల్ రూరల్: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ ముసుగులో ఎన్ఎస్‌యూఐ రౌడీ మూకలు చేసిన దాడి చేయడం అమానుషమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.దాడిని నిరసిస్తూ ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా ఆయన్ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధికార పార్టీ అండతో,స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో రౌడీ మూకలు చేసిన బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అన్నారు.పోలీసుల సమక్షంలో వారి సహకారంతో ఈ దాడి జరగడం నిజంగా అప్రజాస్వామికంగా భావించారు.

రాజపేట: యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసిన విషయానికి నిరసనగా కార్యక్రమంలో పాల్గొనేందుకు భువనగిరికి బయలుదేరకుండా రాజపేట పోలీసులు పలువుర్ని ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, సందిల భాస్కర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, ఎర్రగోకుల జశ్వంత్, కర్రె కనకయ్య పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : ఆలేరు మండల కేంద్రంలో ఉదయం నాలుగు గంటలకు ఎస్సై రజనీకర్ ఆధ్వర్యంలో పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకున్నారు.కాంగ్రెస్ ప్రజాపాలనఅని చెప్తూ నిరంకుశ విధానం పోలీసు రాజ్యం నడుపు తూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలకు నిరసన తెలిపే హక్కును కూడా హరిస్తావున్నారని, మున్సిపల్ చైర్మన్ పస్పురి శంకరయ్య మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కందుల శంకర్ ,మాజీ సర్పంచులు ఎస్‌రెడ్డి మహేందర్ రెడ్డి, జంపాల దశరథ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు , ఆత్మచైర్మెన్ జల్లి నరసింహులు,అంజన్, ఈశ్వర్, బాలరాజ్, గోరమియా, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూల విలీన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జనవరి 18 న, కొత్తగూడెం క్లబ్‌లో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూల)ల తెలంగాణ రాష్ట్ర విలీన సభ ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన ఆర్.జనార్దన్ కోరారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం ఆ సంఘం రెండు జిల్లా కమిటీల సంయుక్త సమావేశం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు .అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు.నూతన జిల్లా అధ్యక్షులుగా పద్మ సుదర్శన్,ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా కల్లెపు చంద్రయ్య,రేగు శ్రీశైలం,జిల్లా సహాయ కార్యదర్శులు ఊరడి రామచంద్రు, పంజాల మురళి,జిల్లా కోశాధికారిగా కొంగర సాయిరాం, కమిటీ సభ్యులు యెలగందుల సిద్దులు, ఇక్కిరి బీరయ్య, పూర్మ చంద్రయ్య మరో పది మందిని ఎన్నుకున్నారు.